# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 6, జనవరి 2024 16 పేజీలు




**మంత్రి కొండా సురేఖ పట్టణంలో సుడిగాలి పర్యటన**

## పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తా

**ప్రభాతవార్త, వరంగల్ :** పేదలందరకీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తానని అటవీ, పర్యా వరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. వరంగల్ తూర్పు నియోజక వర్గంలోని దేశాయిపేట,కాశిబుగ్గ, చింతల్, శివనగర్, ఉర్సు కరీమ బాద్ డివిజన్లలో గురు వారం నిర్వ హించిన ప్రజాపాలన కార్యక్రమంలో



16లో..

- కొత్త ఓటర్ లిస్ట్ ప్రకారమే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు
- ప్రతి గ్రాడ్యుయేట్ మళ్లీ ఓటు నమోదు చేసుకోవాల్సిందే...
- ఫారం-18 ద్వారా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం
- వచ్చే నెల 6వ తేదీ వరకు గడువు

వివరాలు 2 లో..



# మరో .... ఛాన్స్

**ప్రభాతవార్త, వరంగల్ :** కొత్త ఓటరు జాబితాతోనే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించ నున్నారు. వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా తయారీకి ఎన్నికల సంఘం షెడ్యూలు విడుదల చేసింది. గత ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి రాజీనామాతో ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూలు ప్రకటించింది. దీంతో గతంలో జరిగిన ఎన్నికల ఓటర్ల జాబి తాతో సంబంధం లేకుండా ప్రతీ ఒక్క పట్ట భద్రుడు ఓటు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.

**ఫిబ్రవరి 6 వరకు..**

2023 డిసెంబర్ 30వ తేదీ నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు ఓటు నమోదు చేసు కోవచ్చు. ఆన్‌లైన్,ఆఫ్‌లైన్ కూడా ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలి, ఫారం-18 ద్వారా ఓటు నమోదు చేసు కోవాల్సి ఉంటుంది. ఈ దరఖాస్తులను ఫిబ్రవరి 21 వరకు పరిశీలిస్తారు. మార్చి 14 వరకు అభ్యంత రాలను స్వీకరిస్తారు. ఓటరు తుది జాబితాను ఏప్రిల్ 6వ తేదీన ప్రక టిస్తారు.

**పల్లా రాజేశ్వర్‌రెడ్డి రాజీనామాతో..**

2021 మార్చిలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలు పొందారు. అయితే ఆయన ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే గెలుపొందారు. దీంతో ఆయన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వ హించా లని ఎన్నికల సంఘం షెడ్యూలు విడుదల చేసింది. అలాగే ఈ ఎమ్మెల్సీ

# వీఆర్ఏల..... వేతలు

2లో..



- సమ్మె చేస్తే... సమ్మతించారు
- జీతం చితికేలా చేస్తున్నారు!
- తొమ్మిది నెలలుగా రాని వేతనాలు

**పరకాల- ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాలలో పాలన వ్యవస్థను ప్రజలకు అందించే వ్యక్తి వారధి. అలాంటి వారి క్రమబద్ధీకరించడంలో ప్రభుత్వం అలసత్వం చూపించడంతో సమ్మెకు దిగారు. 86 రోజులు సమ్మె చేయగా ప్రభుత్వం దిగివచ్చి వారి డిమాండ్లను నెరవేరుస్తామని ప్రక టించారు. ఈ క్రమంలో వీఆర్ఏలకు పదోన్నఇ కల్పిస్తూ వివిధ శాఖల్లో చేరడానికి ఆదేశాలు ఇచ్చారు. అయినా వారిక జీతాలు అందలేదు. దీనికి తోడు ఐడి కార్డులు ఇవ్వలేదు. అలాగే తొమ్మిది నెలలుగా వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వం మారేదాక వ్యవహరించిందని వారు ఆరోపిస్తున్నారు. ఇన్నాళ్లు గత బిఆర్ఎస్ ప్రబుత్వం వెట్టి చాకిరి చేయించు కుందని వారు ఆక్రోశిస్తున్నారు. ఒక పరకాల నియోజకవర్గంలో కాకుండా జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు సేవలు అందిస్తున్నారు. అప్పులు చేసి కుటుంబాలను పోసించుకుంటూ పరిస్థితిని అనుభవిస్తున్నారు. పదోన్నతి కల్పించిన ఆ వృత్తికి పారితోషకం ఏదని నినాదిస్తున్నారు. ఆకలేసి కేకలు వేశానని శ్రీశ్రీ అంటారు. అలాగే వీఆర్ఏలు ఆకలి కేకలు వేయడానికి మరో ఉద్యమానికి సన్నద్ధమయ్యే దుర్భర

# ఏసీబీ వలలో కేయూ... అసిస్టెంట్ రిజిస్ట్రార్ కిష్టయ్య



**ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త :** కాకతీయ యూనివర్శిటీ ఆడిట్ విభాగంలో పనిచేసే కేయూ అసిస్టెంట్ రిజిస్ట్రార్ కిష్టయ్య ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టు బడ్డారు. హాస్టల్‌కు పాలు, పెరుగు సప్లయ్ చేసే గుత్తేదారు రాజేందర్ 2020-21సంవత్సరం, 2021-22 సంవత్సరం, 2022 -23 సంవత్స రాలకు సంబంధి ంచిన 12లక్షల రూపాయల బిల్లును పాస్ చేయ డానికి కిష్టయ్య రూ.50వేలు లంచం....

2 పేజీలో...

# లక్ష్యసాధనకు సమిష్టిగా.... ముందుకెళ్దాం

వివరాలు 2 లో..



16లో..

- 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యం సాధించాలి
- రోజుకు 15 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబి తొలగించాలి
- జీఎంల సమీక్షలో సింగరేణి సీఎండీ బలరాం

**భూపాలపల్లి, ప్రభాతవార్త** సింగరేణి పరిశ్రమ నిర్ధేశించుకున్న 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరు అంకిత భావంతో పనిచేసి సంస్థ మనుగడకు సహకరించాలని సంస్థ సీఎండీ ఎన్ బలరాం స్పష్టం చేశారు. సింగరేణి కాలరీస్ కంపనీ లిమిటెడ్ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా పదవి భాద్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా అన్ని ఏరియాలకు చెందిన జీఎంలతో పాటు ఇతర విభాగాలకు చెందిన అధికారులతో

# కన్నతల్లిని కడతేర్చిన..... సైకో..

- రోకలిబండతో కిరాతకంగా కొట్టి హత్య
- అడ్డువచ్చిన పక్కింటి మహిళపై దాడి



**రేగొండ, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం తిరుమలగిరి గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. నవమాసాలు మోసి కనిపెంచిన తల్లిని సైకోగా మారిన కొడుకే కడ తేర్చాడు. అతి కిరాతకంగా రోకలిబండతో బాది దారుణహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తిరుమలగిరి గ్రామానికి చెందిన కంచరకుంట్ల రాజిరెడ్డి గత కొంతకాలంగా మతిస్థిమితం బాగాలేక ఇబ్బంది బాధపడుతుండగా తన తల్లి హైమవతి(58), భార్య సరిత చికిత్స చేపిస్తున్నారు. ఈక్రమంలో తన కొడుకు

# మరో చాన్స్

**మొదటి పేజీ తరువాయి**

**పల్లా రాజేశ్వర్‌రెడ్డి రాజీనామాతో..**

2021 మార్చిలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపొందారు. అయితే ఆయన ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే గెలు పొందారు. దీంతో ఆయన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘం షెడ్యూలు విడుదల చేసింది. అలాగే ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు నమోదు కోసం ఎన్నికల సంఘం అర్హతలను ప్రకటించింది. డిగ్రీ లేదా ఇంజనీరింగ్ డిగ్రీ లేదా అందుకు సమాన కోర్సు పూర్తి చేసి 2023 నవంబర్ 1వ తేదీ నాటికి మూడేళ్లు నిండి ఉండాలి. వీరు మాత్రమే పట్టభద్రుల ఎన్నికల ఓటు నమోదుకు అర్హులుగా ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఇందుకు కోసం జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేశారు.

# కన్నతల్లిని కడతేర్చిన సైకో

**మొదటి పేజీ తరువాయి**

. ఈక్రమంలో తన కొడుకు మంత్రాలు చేపించారని అనుమానంతో గురువారం బూత వైద్యులను తీసుకువచ్చి క్షుద్రపూజలు చేయించారు. రాత్రి కాగానే రాజిరెడ్డి పెద్ద కేకలు వేస్తూ పడుకున్న తల్లి, భార్యలను





భయభ్రాంతులకు గురి చేయడంతో ఇంట్లో నుండి వెళ్లి పక్కనే ఉన్న మరో ఇంట్లో పడుకున్నారు. అర్ధరాత్రి ఒంటిగంటకు బయటకు రావాలని, లేకుంటే ఇల్లు తగులబెడుతానని బెదిరించడంతో బయటికి వచ్చిన తల్లి హైమవతిపై ఒకేసారి రోకలి బండతో మీదపడి అతికిరాతకంగా కొట్టాడు. సైకో రాజిరెడ్డి భార్య సరిత పారిపోతు కేకలు వేయడంతో ఇంటి పక్కనే ఉన్న రాజిరెడ్డికి వసరుసకు అత్త అయ్యే ఊకంటి తరుపతమ్మ అక్కడికి రావడంతో ఆమెపై రోకలి బండతో దాడి చేశాడు. దీంతో హైమవతి అక్కడికక్కడే మృతి చెందగా కొన ఊపిరితో ఉన్న తిరుపతమ్మను స్థానికులు 108 ద్వారా హైదరాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు.



రోకలిబండతో ఎవరు వచ్చిన చంపుతానంటూ సైకో రాజిరెడ్డి వీరంగం సృష్టిం చాడు. అనంతరం అక్కడి నుండి పారిపోయి గోరుకొత్తపల్లి మండలం చిన్నకోడపాకలె తిరుగుతుండగా సోషల్ మీడియాలో వచ్చిన ఫోటలను గుర్తించిన గ్రామస్థులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. సంఘటన స్థలానికి భూపాలపల్లి డీఎస్పీ అడ్లూరి రాములు, చిట్యాల సిఐ వేణుచందర్, రేగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి చేరుకొని విచారణ చేపట్టారు. మృతురాలి సోదరుడు మల్లారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**నిరుపేదల కోసమే ప్రజాపాలన**


**ప్రజల నుంచి స్వయంగా దరఖాస్తులు స్వీకరించిన మంత్రి**

**పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తా**

**అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**పాల్గొన్న బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*





వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 12, 19, 36, 34, 40 డివిజన్లలో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గాన్నిన అన్ని విధాలా అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యమని, పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని మంత్రి అన్నారు. ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని నెరవేర్చేందుకు ముందుకు సాగుతుందన్నారు. ఆరు గ్యారంటీల పథకంలో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీని 10 లక్షల రూపాయలకు పెంచడం జరగిందన్నారు. అదేవిధంగా మిగతా పథకాలను అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని ముందుకు తీసుకువచ్చిందన్నారు. ఈ మేరకు అధికారులు ప్రజల వద్దకు వెళ్లి ఆరు గ్యారంటీల పథకం దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని దేశాయిపేట్, కాశీబుగ్గ, చింతల్, శివనగర్, ఉర్సు కరీమాబాద్ డివిజన్లలో గురువారం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా పాల్గొని దరఖాస్తులదారుల నుంచి అభయ హస్తం గ్యారంటీ పథకాల దరఖాస్తులను స్వయంగా స్వీకరించారు. ఈ పథకాలతో పేదలందరికీ తగిన న్యాయం జరుగుతుందన్నారు. నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా నిరుపేదల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు పోతుం దన్నారు రానున్న రోజుల్లో మిగతా పథకాలను కూడా అమలు చేస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఈస్ట్ జోన్ డిసిపి అబ్దుల్ బారి, ఏసీపిలు బోనాల కిషన్, భోజరాజు, సిఐలు ఎన్.వెంకటేశ్వర్లు, పి. వెంకన్న, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, అధికారులు, వరంగల్ తూర్పు కాంగ్రెస్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, కాంటెస్ట్ కార్పొరేటర్లు ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# వీఆర్ఏల వేతలు

**మొదటి పేజీ తరువాయి**

సన్నద్ధమయ్యే దుర్భర పరిస్థితి బిఆర్ఎస్ పాలకులు మిగిల్చారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు అనే స్ఫూర్తితో నైనా నూతన కాంగ్రెస్ ప్రభుత్వం వేతనాలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు చెబుతున్నారు. వీఆర్ఏలు మళ్లీ యాసించే స్థితి రాకముందే వారి ఆకలి బాధలను తీర్చాల్సిన గురుతర బాధ్యత ప్రస్తుత ప్రభుత్వానిది కాదా అని ప్రశ్నిస్తున్నారు. ఈ క్రమంలో పాలకులు వీఆర్ఏల పట్ల ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఏసీబీ వలలో కేయూ అసిస్టెంట్ రిజిస్ట్రార్ కిష్టయ్య

**మొదటి పేజీ తరువాయి**



రూ.50వేలు లంచం అడిగారని గుత్తేదారు రాజేందర్ ఏసీబీ వారిని ఆశ్రయించారు. దీంతో శుక్రవారం రోజు లంచం తీసుకుంటుండగా ఏసీబీకీ పట్టుబడ్డాడు. కిష్టయ్య ప్రస్తుతం ఆడిట్ ఆఫీసర్‌గా, హాస్టల్స్‌లో ఏఆర్‌గా, బిల్డింగ్ డివిజన్ ఏఆర్‌గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కిష్టయ్యపై పలు ఆరోపణలు ఉన్నాయని విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు.

# పర్యావరణ సమతుల్యతను కాపాడుటలో పక్షులది కీలక పాత్ర

**విజ్ఞాన వాల్ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి**

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*



ప్రతి సంవత్సరం జనవరి 5న జాతీయ పక్షుల దినోత్సవం జరుపుకుంటున్నామని అటవీ, పర్యారవణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఉర్సు కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం శిక్షణ పరిశోధనా సంస్థ పక్షుల జాతులు ఎదుర్కొంటున్న సవాళ్లపై ముఖ్యమైన వాస్తవాలను ప్రస్తావిస్తూ పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడంతో పక్షులు పోషించే కీలక పాత్ర అవి, ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించాల్సిన అవశ్యకతపై ప్రజలకు అవగాహన పెంచడం కోసం జాతీయ పక్షుల దినోత్సవం జరుపుకుంటున్నామని మంత్రి అన్నారు. ఒకవిజ్ఞాన వాల్ పోస్టర్‌ను సిద్ధం చేయడం జరిగిందన్నారు. తన చేతులు మీదుగా ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందని మంత్రి కొండా సురేఖ అన్నారు.

# కృష్ణవేణి స్కూల్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**పాల్గొన్న వైస్ చైర్మన్, ప్రిన్సిపాల్**

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*

గ్రేటర్ వరంగల్ మహానగరం 22 వ డివిజన్‌లో దేశాయిపేట్ రోడ్డు కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో నూతన సంవత్సరం 2024 క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. వైస్ చైర్మన్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ కళ్యాణ్ రామ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# కొడుకు చేతిలో తండ్రి హత్య

## తీగలవేణిలో దారుణం

**గూడూరు, జనవరి 5, ప్రభాతవార్త**
కన్న కొడుకే కాలయముడయ్యాడు. తండ్రి అన్న కనీస విచక్షణ, ప్రేమ లేకుండా దారుణంగా హతమార్చాడు. ఈ సంఘటన మండలంలోని తీగలవేణి గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. తీగలవేణి గ్రామంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో పూజారిగా వ్యవహరిస్తున్న కందాళం లింగాచారి (70)పై ఆయన చిన్న కుమారుడు కందళం రమేష్ ఆస్తి తగాదాల నేపథ్యంలో గురువారం రాత్రి దాడికి పాల్పడ్డాడు. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన లింగాచారి అక్కడికక్కడే మృతి చెందాడు. తండ్రితో గొడవపడిన రమేష్ అతనిపై బండరాయితో దాడి చేసి తీవ్రంగా గాయపరచినట్లు ఎస్ఐ రాణాప్రతాప్ తెలిపారు. లింగాచారి పెద్ద కుమారుడు బ్రహ్మాచారి ఫిర్యాదు మేరకు రమే ష్‌పై శుక్రవారం కేసు



నమోదు చేసి విచారణ జరుపుతు న్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా గత కొంత కాలంగా రమేష్ భార్య ఆమె పుట్టిని ంట్లో ఉంటోందని, దానికి తన తండ్రి లింగాచారే కారణమన్న ఆవేశంతో రమేష్ తన తండ్రిపై దాడి చేసాడన్న మరోమాట కూడా గ్రామస్తులు చెపుతున్నారు.

## నేరాలు-దారుణాలు

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ



**చెన్నారావుపేట, జనవరి 5, ప్రభాతవార్త**
మండలంలోని పాతముగ్దుంపురం గ్రామంలో బాదిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం బియ్యం పంపిణి చేశారు. గ్రామానికి చెందిన సుంకరి రమేష్, షేక్ మదార్‌లు ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు కాంగ్రెస్ నాయకులు బాదిత కుటుంబాలను పరామర్శించి విచారం వ్యక్తం చేశారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు గ్రామ పార్టీ అద్యక్షుడు నసుమాస వీరస్వామి ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబానకి 50 కిలోల చొప్పున బియ్యం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, బండారి సత్యం, పోలెపెల్లి బిక్షపతి, మాజీ ఉపసర్పంచ్ నసుమాస కర్ణాకర్, అలువాల శ్రీనివాస్, శంకేషి రంజిత్, మాదాసి రాజేందర్, షేక్ బొత్తహైదర్, షేక్‌వలీ, యాకుబ్ తదితరులు ఉన్నారు.

# పత్తిపాక గ్రామంలో ప్రజాపాలన గ్రామసభ

**నెక్కొండ, జనవరి 5, ప్రభాతవార్త**
మండలంలోని పత్తిపాక గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన గ్రామ సభ ఉదయం 10 గంటలకు సర్పంచ్ శ్రీమతి లావుడ్య సరిత తిరుమల్ అద్యక్షతన గ్రామసభ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉషాదయాలు, జేడిఏ మండల స్పెషల్ ఆఫీసర్ వివిధ డిపార్మెంట్లకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు. సర్పంచ్ సరిత తిరుమల్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి మహాలక్ష్మి స్కిల్ కింద ప్రతి కుటుంబంలోని మహిళకు ప్రతి నెల 25 వందల రూపాయల ఆర్థిక సహాయం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా కింద ప్రతి ఏటా ప్రతి రైతుకు ఎకరానికి 15000 రూపాయలు ఆర్థిక సహాయం ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేని వారికి ఇంటి స్థలము, ఐదు లక్షల రూపాయల అమలు గృహజ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ వినియోగము, గ్రామంలో చేయూత పథకం కింద ప్రతి నెల వృద్దాప్య పెన్షన్, ఇతర పెన్షన్లకు ప్రతి నెల 4వేల రూపాయలు పైన తెలిపిన అభయహస్తము గ్యారంటీ దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో పేర్ల నమోదు నమోదు చేసుకొని రసీదు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో



నాగరాజు, ఏవో శ్రీనివాస్, ఐకేపి ఏపీఎం ఒంటేరు రాకేష్, పంచాయతీ కార్యదర్శి బోడ సురేష్, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు కోఆప్షన్ నెంబర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ



**దుగ్గొండి, జనవరి 5, ప్రభాతవార్త**
మండలంలోని నాచినపల్లి హైస్కూల్‌లో శుక్రవారం పిఆర్‌టియు ఆధ్వర్యంలో 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షుడు పరుపాటి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించే విధంగా చేస్తామన్నారు. ఉపాధ్యాయుల సంఘాన్ని బలోపేతం చేసేవిధంగా నిరంతరం పాటుపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వలుగల రవికిరణ్, మండల నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు జ్యోతిలక్ష్మి, రామస్వామి, నర్సింహులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన గ్రామసభలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు



**మెట్‌పల్లి – ప్రభాతవార్త :**
మెట్‌పల్లి మండలంలోని రంగారావుపేట, విట్టంపేట్ గ్రామాల్లో శుక్రవారం జరిగినటువంటి ప్రజాపాలన గ్రామసభలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ మేరకు జువ్వాడి మాట్లాడుతూ అర్హులందరూ కూడా తమ దరఖాస్తులను ప్రజాపాలన కార్యక్రమంలో సమర్పించాలని కోరారు. అధికారులు కూడా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని గత ప్రభుత్వ పాలనలో వ్యవహరించిన విధంగా వ్యహరించరాదని పేద ప్రజల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని పారదర్శకంగా పనిచేయాలని తెలిపారు. ఇట్టి అవకాశంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అధికారులు కూడా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులు గతంలో కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని దృష్టిలో పెట్టుకుని విధులు నిర్వర్తించాలని పేద ప్రజల సంక్షేమం దృష్ట్యా పారదర్శకంగా పనిచేయాలని కోరారు. అర్హులైన ప్రతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఇ మహేశ్వర్‌రెడ్డి, నాయ కులు అంజిరెడ్డి, అంజయ్య, చిరంజీవి, పూల్ సింగ్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### వరంగల్ ఎంపీ టికెట్ ఇవ్వాలి

**–మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య**

**పరకాల, జనవరి 5, ప్రభాతవార్త**
వరంగల్ పార్లమెంట్ స్థానానికి తనను అభ్యర్థిగా ఎంపిక చేయాలని పరకాల మున్సిపల్ మాజీ చైర్మన్ మార్త రాజభద్రయ్య బిజెపి రాష్ట్ర కార్యదర్శిని కోరారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో బయోడేటాతో కూడిన దరఖాస్తు చేశారు. విద్యార్థి దశ నుంచి ఏబీవీపీ ఆర్ఎస్ఎస్ సంఘ కార్యక్రమంలో చురుకైన పాత్ర నిర్వహించానని పేర్కొన్నారు. ఉన్నత విద్యనభ్యాసించి 2003లో వివేకనంద జూనియర్ కళాశాల స్థాపించానని పేర్కొన్నారు. 2014లె జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలలో పోటీ చేసే 20వ వార్డు నుంచి స్వాతంత్ర్య అభ్యర్థిగా గెలుపొంది ఐదు సంవత్సరాలు పదవి నిర్వహించాలని వివరించారు. పరకాల ప్రాంతం లో బిజెపి బలోపేతం చేయడంలో పార్టీ ఆదేశాల మేరకు కృషి చేస్తానని వివరించారు. కాగా వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా తనకు అభ్యర్థిత్వం ఖరారు చేయాలని కోరారు.



# మార్కండేయ సేవా సమితి ఆధ్వర్యంలో పలువురికి సన్మానం

**మల్లాపూర్ – ప్రభాతవార్త :**
మార్కండేయ సేవా సమితి ఆధ్వర్యంలో మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన అందె ఉదయ్ ఎంబిబిఎస్ పూర్తి చేసి రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలందించడం, కోరుట్ల నియోజకవర్గంలో పిజిలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించిన ఆడెపు శృతిని పద్మశాలి అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నటువంటి చెన్న నర్సయ్యలకు మార్కండేయ సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ మేరకు అవార్డు గ్రహీతలు మార్కండేయ సేవా సమితికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో గ్రామానికి సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వీరబత్తిని శ్రీనివాస్, దువ్వ నవీన్, బండి రవీంధర్, సత్యం, ప్రభాకర్, రాజేష్, మల్లేస్, నరేష్, నాగరాజు, శ్రీనివాస్, రణధీర్, తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

**-పాల్గొన్న ఎంపిపి, జడ్పీటీసీ**



**మల్హర్‌రావు, జనవరి 5, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి చింతలపల్లి మలహర్ రావు అధ్యక్షతన ప్రభుత్వం నుంచి మంజూరైన 45కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ శుక్రవారం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీటీసీ ఐత కోమల-రాజిరెడ్డి మాట్లాడారు. పేద ఆడపిల్లల పెండ్లికి ప్రభుత్వం అందిస్తున్న కానుక కళ్యాణలక్ష్మీ అని దీన్ని అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో వల్లెంకుంట ఎంపిటీసీ ఏనుగు నాగరాణి, తాడిచర్ల సర్పంచ్ సుంకరి సత్యనారాయణ, ఏఎస్ఓ శశ, లబ్దిదారులు పాల్గొన్నారు.

## జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్‌గా బూడిద సురేష్

**-ప్రకటించిన జిల్లా అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణ**



**మల్హర్‌రావు, జనవరి 5, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘంలో మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి బూడిద సురేష్‌కు జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ పదవి లభించింది. ఈమేరకు జిల్లా కేంద్రంలోని ఎకోపార్క్‌లో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణ నూతన కార్య వర్గాన్ని ప్రకటించారు. అదేవిధంగా డివిజన్ అధ్య క్షులుగా రేగొండ మండలంనకు చెందిన కునూరు జయప్రకాష్‌ను నియమించినట్లు తెలిపారు. ఈసందర్భంగా బూడిద సురేష్ మాట్లాడుతూ..తన నియామకానికి సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## దశదిన కర్మలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**మహాముత్తారం, జనవరి 5, ప్రభాతవార్త**

మండలంలోని బోర్లగూడెం గ్రామానికి చెందిన ముకులోత్ సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు దశదినకర్మలో పాల్గొని వారి చిత్రపటారికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈపరామర్శలో మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ కీర్తి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జాడీ రాజయ్య, బిసీసెల్ మండల అధ్యక్షుడు రంగు రవీందర్, మాజీ ఎంపిటీసీ వావిళ్ల పాపయ్య, సీనీయర్ కాంగ్రెస్ నాయకులు సుదాటి సుగుణాకర్ రావు, పర్శవేని సమ్మయ్య, జంగాపల్లి తిరుపతి, రాజేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు అంతటి సంపత్, గుండాల మహేందర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను కలిసిన బిసీ సంఘం నేతలు



**రేగొండ, జనవరి 5, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర పంచాతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్కన్రు శుక్రవారం జిల్లా బీసీ సంఘం నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి సీతక్కను జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీసీ సంఘం నేతలు బండారి దేవేందర్, పట్టేం శంకర్, నాయిని భరత్, సయ్యద్ గాలిఫ్, శివ, సంతోష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

## మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి..

**-కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి**



**కాటారం, జనవరి 5, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలో యాంటి డ్రగ్స్ వారోత్సవాలలో భాగంగా విద్యార్థులతో అవగాహన ర్యాలీని నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుండి అంబేద్కర్ కూడలి వరకు మత్తు పదార్థాలపై కలిగే నష్టాలపై వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. సెంటర్‌లో మానవహారం చేసి నినాదాలు చేశారు. ఈసందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ..యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్, గంజాయిలాంటి మత్తు పదార్థాలు తీసుకోవడం వలన విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి అమ్మిన, విక్రయించిన, సేవించిన పీడియాక్ట్ కేసులు నమోదు చేస్తామని, గంజాయి సమాచారం తెలిస్తే సమాచారం ఇవ్వాలని డిఎస్పీ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు, కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు.

## నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన శ్రీనుబాబు



**కాటారం, జనవరి 5, ప్రభాతవార్త**

కాంగ్రెస్ సీనీయర్ నాయకులు తెప్పెల నరేష్ ఆధ్వర్యంలో ప్రచురింపజేసిన నూతన సంవత్సర 2024 క్యాలెండర్‌ను శుక్రవారం ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు, శ్రీపాదట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమూనూరి ప్రభాకర్ రెడ్డి, కామిడి వెంకట్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు, గంగారం సర్పంచ్ తెప్పెల దేవేందర్ రెడ్డి, బొమ్మ సమ్మిరెడ్డి, దామెరకుంట సర్పంచ్ బాసాని రఘువీర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, మేడిపల్లి కిరణ్, చీర్ల తిరుపతిరెడ్డి, పసుల మొగిలి, గోనె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

## పరిమళించిన మత సామరస్యం..

**-అయ్యప్ప స్వాములకు ముస్లీం యువకుల అన్నదానం**



**మల్హర్‌రావు, జనవరి 5, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్లలో శుక్రవారం మతసామరస్యం పరిమళించింది. మతం కంటే మానవత్వం గొప్పదని అన్ని మతాలు మానవ శ్రేయస్సు లక్ష్యమని తాడిచర్ల గ్రామానికి చెందిన షేక్‌సలీం, సాదిక్, నిషాన్ పాష చాటి చెప్పారు. తాడిచర్లలో అయ్యప్ప మాల ధరించిన సుమారు నలభై మంది మాలధారులకు తన శక్తి మేరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మతాలు వేరైన మనుషులంతా సమానమని సందేశానిన పంచారు. యువకుల సామరస్యానికి గ్రామ ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి.

## ఐత రాజిరెడ్డి పరామర్శ..

**-మృతుల కుటుంబాలకు భరోసాగా ఉంటానని హామీ**



**మల్హర్‌రావు, జనవరి 5, ప్రభాతవార్త**

మండలంలోని వల్లెంకుంట గ్రామంలో ఇటీవల మృతి చెందిన వేల్పుల పెద్ద స్వామి మరియు కొండ్ర లక్ష్మీ కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఐత రాజిరెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతుల కుటుంబాలకు 25కేజీల బియ్యంతో నగదును అందజేసి కుటుంబాలకు అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు గడ్డం ప్రేమ్‌కుమార్, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల పోసమ్మ, మండల సెక్రటరీ వేల్పుల రవి, వార్డుమెంబర్ తిరుమల్, బిఎల్ఓ సాగర్, నాయకులు రాజసమ్మయ్య, సది, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాల తనిఖీ



**మల్హర్‌రావు, జనవరి 5, ప్రభాతవార్త**

మండలంలోని మల్లారం గ్రామపంచాయతీ పరిధిలో గల కస్తూరిభా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలను జిల్లా సెక్టోరియల్ అధికారి కిషన్‌రావు శుక్రవారం ఆకస్మీక తనిఖీ చేశారు. ఈసందర్భంగా కేజీబివి పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడారు. వారికి అందుతున్న సేవల గురించి మెనూ ప్రకారం విద్యార్థినీలకు భోజనము అందుతుందా లేదా అని ఆరా తీశారు. పాఠశాలలో సౌకర్యాలను పరిశీలించడం జరిగిందన్నారు. అలాగే పదవ తరగతి విద్యార్థినీలకు నాణ్యమైన విద్యను అందించే విధంగా ఉపాధ్యాయినీలు కృషి చేయాలని ఆదేశించారు.

# తెలంగాణ కోసం అరాట పడ్డా .. ఆటాపాటలతో చైతన్యం తెచ్చా

**-పక్షవాతంతో తెలంగాణ ఉద్యమకారుడు బొంకూరి ఐలయ్య -రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన కళాకారుడు**





ప్రభాతవార్త ఎల్కతుర్తి:
మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన బొంకూరి ఐలయ్య తండ్రి నాదం గ్రామంలో తెలంగాణ ఉద్యమంలో 2001వ సంవత్సరంలో ఐదుగురు తెలంగాణ ధూంధాం కార్యక్రమంలో పాల్గొని 10 జిల్లాలు తిరిగిన చరిత్ర ఉండగా చింతలపల్లి గ్రామంలో తెలంగాణ వచ్చాక సాంస్కృతిక కళాకారులకు నలుగురికి మాత్రమే ఉద్యోగలు రాగా ప్రస్తుతం అదే గ్రామానికి చెందిన కళాకారుడు, ఉద్యమ నేత బొంకూరి ఐలయ్యకు 50 కళాకారులలో ఉద్యోగం రాక దిక్కుతోచని స్థితిలో ఉన్నట్లు ప్రస్తుతం ఆరోగ్య స్థితిగతలు పక్షవాతంఒత బాధపడుతున్నట్లు, ఆర్థిక సాయం చేయుటకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఉద్యమ సమయంలో తెలంగాణ ధూమ్ ధాం కార్యక్రమంలో ఆటపాటలతో గంతులేసి తెలంగాణ రావడం కోసం ధూం ధాం కార్యక్రమంలో ప్రతి గ్రామానికి మండలంలో జిల్లాలలో తిరిగి ధూమ్ ధాం కార్యక్రమంలో పాల్గొనగా తెలంగాణ వచ్చాక తెలంగాణ ప్రభుత్వం నుండి ఎలాంటి ఆర్థిక సాయం అందలేదని, ప్రస్తుతం పక్షవాతంతో బాధపడు తున్నానని ఆయన అన్నారు. అప్పటి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కళాకారులకు చైర్మన్ బాధ్యతలు చేపట్టాగా రసమయి బాలకిషన్‌ను పలుమార్లు కలిసిన ఫలితం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి ఆర్థిక సహాయం లేదా పించన్ ఏర్పాటు చెయ్యాలని ఆయన వేడుకున్నాట్లు, నా లాంటి కళాకారులకు ఈలాంటి పరిస్థితులు రావద్దని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి ఇది నిదర్శనమని తన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఆర్థిక సాయం లేదా పింఛన్ మంజూరు చేసి కుటుంబాన్ని ఆదుకోవాలని ఈ సందర్భంగా పత్రిక సమావేశంలో ఆయన తెలిపారు.

# మనువాద పాలకులు గుణపాఠం చెప్పాలి

**- ఎంసిపిఐ(యు) కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి**

ప్రభాతవార్త- బాలసముద్రం:
ప్రజావ్యతిరేక మనువాద పాలకులకు గున పాఠం చేప్పేందుకు ప్రజలను సిద్ధం చేయాలని అందుకు పార్టీ శాఖలను పటిష్ట పర్చాలని ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కమిటీ సమావేశం నిర్ణయించింది. ఈ భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ(ఐక్య) వరంగల్ జిల్లా కమిటీ సమావేశం కన్న వెంకన్న అధ్యక్షతన స్థానిక పార్టీ కార్యాలయం ఓంకార్ భవన్‌లో జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి మాట్లాడుతూ దేశంలో బిజెపి మోడి ప్రభుత్వం మనువాద భావాజాలాన్ని పెంపొందిస్తూ ప్రజా స్వామ్యాన్ని కాలరాస్తుందని ఆందోలన వ్యక్తం చేశారు. పోరాడే వ్యక్తులకు శక్తులను నియంతృత్వ దోరణితో తప్పుడు కేసులు పెట్టిన నిర్భంధం ప్రయోగిస్తుందని మళ్లీ గెలిచేందుకు ప్రజలను మభ్యపెట్టి నిలవడానికి ప్రయత్ని స్తుందని అయోధ్య రామమందిరం నిర్మాణం అని ఏదిఏమైనా మతోన్మాదులను గద్దెదించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని కార్యకర్తలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, రాష్ట్ర నాయకులు మంద రవి, నాగెల్లి కొమురయ్య, కుసుంబ బాబురావు, వంగల రాగసుధ, కనకం సంధ్య, నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్, సింగతి మల్లికార్జున్, మాలి బాబురావు, ఎండి ఇస్మాయిల్, కందికొండ కుమారస్వామి, ఐతమ్ నాగేష్, కేశెట్టి సదానందం, అప్పనపూరి నర్సయ్య, ఎగ్గేని మల్లికార్జున్ మాజీ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామజన్మభూమి అక్షితల వితరన



పర్వతగిరి, జనవరి 5, ప్రభాతవార్త
అయోధ్య నుండి వచ్చిన శ్రీరామ జన్మభూమి అక్షితలను మండల కేంద్రం పర్వతగిరి గ్రామంలో మండల కమిటీ అధ్యక్షుడు చింతకుంట్ల మల్లికార్జున్, రంగుకుమార్ ఆధ్వర్యంలో వితరణ చేపట్టారు. శనిగరం రంజిత్ హర్షం ఆనంద్ ఆధ్వర్యంలో శ్రీనగర్ గ్రామానికి శ్రీరామ జన్మభూమి పూజిత అక్షింతలను అందజేశారు.

## ఆగుడి నిర్మాణానికి దాత నిధుల విరాళం?!

పరకాల- ప్రభాతవార్త:
ప్రార్థన మందిరాల చెంత వద్ద మద్యం షాపులు ఏర్పాటు చేయవద్దని నిబంధనలు ఉన్నా ఆ ఆ ప్రాంతం మద్యం షాపును నెలకొల్పారు. పరకాల పట్టణంలోని భూపాలపల్లి జాతీయ రహదారి పక్కన మద్యం షాపులు నిర్వహించకూడదనే నిబంధన ఉన్నప్పటికి ఎక్సైజ్ అధికారులు ఎలా అనుమతి ఇచ్చారని ప్రశ్నిస్తున్నారు. పక్షం రోజులుగా తామంతా అధికారులకు వినతిపత్రాలు అందజేస్తున్నారను. అయితే తాజాగా ఒక్క విషయం ఇక్కడ చర్చనీయాంశంగా మారింది. ఆ ప్రాంతంలో ఉన్న కనకదుర్గ దేవాలయం అభివృద్ధి పేరిట ఒక దాత ముందుకు వచ్చి రూ.2లక్షలతో ఆలయ అభివృద్ధి పనులు చేపట్టడం చర్చనీయాంశంగా మారింది. పరకాల ఎక్సైజ్ శాఖ పట్టించుకోవడం లేదని తెలిపారు. కాగా జిల్లా ఎక్సైజ్ అధికారులు, జిల్లా కలెక్టర్ ఆవివాదస్పద మద్యం షాపును తొలగించాలని శంకర్ కోరారు.

# మొరం అక్రమ రవాణా



**- రాత్రివేళ టిప్పర్ల ద్వారా తరళింపు**
**- చెరువుల, గుట్టల్లో గోతులు**
**- పట్టించుకోని అధికారుల**

పరకాల- ప్రభాతవార్త:
ప్రకృతి సందప అక్రమార్కుల పాలవుతోంది. ఎటువంటి అనుమతులు లేకుండా చెరువులు, గుట్టల్లో మొరం తవ్వకాలు చేపట్టి రాత్రికి రాత్రే తరళిస్తున్నారు. కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో అక్రమార్కులు చెలరేగిపోతున్నారని స్థానికుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**-అనుమతుల్లేకుండానే తవ్వకాలు..**

అనుమతి లేకుండా పట్టణ పరిధిలోని చెరువులు కుంటల్లో అక్రమంగా మొరం తవ్వకాలు చేపట్టి జేసీబీల ద్వారా టిప్పర్లలలో మొరం తరలించి ఓనర్లు లక్షలు సంపాదిస్తున్నారు. రోడ్డు వేయాలన్న నూతనంగా ఏర్పాటు అవుతున్న వెంచర్లకు ఇంటి నిర్మాణం చేపట్టాలన్న ఖచ్చితంగా మొరం అవసరం ఉంటుంది. అందువల్ల అదే అదనంగా భావించి జేసీబీల ద్వారా టిప్పర్లలో మొరం తరళించి సొమ్ము చేసుకుంటున్నారు. ఒక ట్రిప్పర్‌కు డిమాండ్‌ను బట్టి రూ.5000ల నుంచి 6500 వరకు వసూలు చేస్తున్నారు. వ్యవహారం అంతా జేసీబీ, టిప్పర్ల యజమానులు రాత్రివేళల్లో అక్రమంగా మొరం తవ్వకాలు చేపట్టి అమ్ముకుంటున్నారు.

**వాల్టా చట్టానికి తూట్లు..**

అక్రమ రవాణా చేస్తున్న యజమానులకు కొందరు రెవెన్యూ అధికారులు సహకరిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. చెరువులు, కుంటలు, గుట్టల్లో అక్రమంగా మొరం తవ్వకాలు చేపట్టవద్దని జిల్లా ఉన్నతాధికారులు ఆదేశించినా కిందిస్థాయి సిబ్బంది వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తూ అక్రమంగా మొరం వ్యాపారులకు పరోక్షంగా అండగా నిలుస్తున్నట్లు తెలుస్తోంది. చెరువులు కుంటల్లో అక్రమంగా మొరం తవ్వకాలు చేపట్టడం వల్ల నిలువెత్తు గోతులు ఏర్పడడంతో మత్స్యకారులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. అక్రమ మొరం తవ్వకాలను నిలిపివేయాలని అధికారులకు ఫిర్యాదు అందజేసిన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.

**రాజకీయ నాయకుల అండ!**

అక్రమ మొరం దందా వ్యాపారులకు కొందరు రాజకీయ నాయకులు కూడా వారికి అండగా ఉంటూ అధికారులకు ఫోన్లు చేసి మొరం తవ్వకాలను అడ్డుకోవద్దని చెబుతున్నట్లు సమాచారం. ఇప్పటికైనా రెవెన్యూ ఉన్నతాధికారులు స్పందించి అక్రమ మొరం తవ్వకాలను అడ్డుకొని వాల్టా చట్టం ప్రచారం చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.




## మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసిన కుర్మా సంఘ నాయకులు



ప్రభాతవార్త ఎల్కతుర్తి:
మండల కేంద్రానికి వచ్చిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ని మర్యాద పూర్వకంగా కలిసి తమసమస్యలు చెప్పుకోగా మంత్రి సానుకూలంగా స్పందించారని గొర్ల మేకల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు కడారి నరేందర్ మాట్లాడుతూ.. రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మండల కేంద్రంలో ఉన్నటువంటి కాంపౌండ్ వాల్ భవనము, కళ్యాణ మండపం విసయం తెలిసినప్పటికీ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొర్ల సంఘం నాయకులు అందం రాజయ్య, ఐలయ్య, విస్తారి గడ్డం మల్లయ్య, పున్నం రాజ వీరు. పొన్నం చందర్, కాంగ్రెస్ నాయకులు తోకల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గూడెల్లి నవీన్ కుమార్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

## సింది పేట్‌లో దామెర నివాసి మృతి



ప్రభాతవార్త ఎల్కతుర్తి:
మండలంలోని దామెర గ్రామానికి చెందిన పైండ్ల జైపాల్ రెడ్డి(55) ఉదయం సిద్దిపేటలో టాటా ఏసీ తాకి స్పాట్‌లో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వివరాలకు వెళితే దామెర గ్రామానికి చెందిన పైండ్ల జైపాల్ రెడ్డి వయస్సు 55 సంవత్సరాలు కాగా కుటుంబ సమస్యలు, భూత గదాలపై తన సొంత భూమిని విడిచిపెట్టి 10 నెలల క్రితం సిద్దిపేటలోని ఆసామి దగ్గర కౌలుకు భూమి చేస్తున్న క్రమంలో బుధవారం సొంత గ్రామానికి దామెరకు వచ్చి కొన్ని స్వంత పనులు చేసుకొని శుక్రవారం ఉదయం తిరుగు ప్రయాణం చెయ్యగా సిద్దిపెట్‌లో రోడ్డు ప్రమాదం జరిగి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. జైపాల్ రెడ్డి మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న దామెర గ్రామస్తులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

## సీఎం ఓఎస్‌డీని కలిగిన బాల్య మిత్రులు



భీమదేవరపల్లి, ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్ర సీఎం ఓఎస్‌డీ వేముల శ్రీనివాస్‌ను బాల్యమిత్రులు కలిసి అభినందించారు. శుక్రవారం మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూరులో నివసించిన వేముల శ్రీనివాస్ సీఎం ఓఎస్‌డీగా నియమితులైన సందర్భంగా బాల్య మిత్రులైన భీమదేవరపల్లి జడ్పీటీసీ వంగ రవి, భీమదేవరపల్లి, మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మారు పాటి మహేం దర్‌రెడ్డి, శంకర్రావు, ధరాన్న శ్రీనివాస్, కొత్తపల్లి ఎంపీటీసీ మండల సురేందర్, మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో అభినందించారు.

# పార్లమెంట్ ఎన్నికలను సమన్వయంతో విజయవంతం చేయాలి


ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:
తెలంగాణ రాష్ట్ర సాధారణ ఎన్నికలను జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించామని అదే విధంగా రనున్న పార్లమెంట్ ఎన్నికలను సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఇంటెలిజెన్స్ కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, వరంగల్ నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ఝా, సెంట్రల్ జోన్ డీసీపీ ఎం.ఎ.భారి, ఏసీపీలు జితేందర్రెడ్డి, కిరణ్కుమార్, కిషోర్కుమార్, హనుమకొండ రెవిన్యూ డివిజనల్ అధికారి ఎల్.రమేష్, ఎక్సైజ్ సూపరిండెంట్ చంద్రశేఖర్ జిల్లా సహకార అధికారి జి.నాగేశ్వర్రావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధారణ ఎన్నికలను జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. అదేవిధంగా రానున్న పార్లమెంట్ ఎన్నికలను సమన్వయంతో విజయవంతం చేయాలని తెలిపారు. హనుమకొండ జిల్లా పరిధిలోని రెండు నియోజకవర్గాలైన పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల శాసన సభ స్థానాల పరిధిలో ఉన్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వివరాలను అందజేయాలని, సెక్టార్ పోలీస్ అధికారులు నియామకం త్వరగా పూర్తి చేయాలని గతంలో ఎన్నికల సమయంలో ఎన్ని కేసులు నమోదయ్యాయని వాటి వివరాలను అందజేయాలన్నారు. ఈ సందర్భంగా వరంగల్ నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ఝా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో శాంతి భద్రతల నిర్వహణ ఎంతో కీలకమైన అంశం అని పేర్కొన్నారు. ఎన్నికలలో ఏర్పాట్లను చేయడంలో రెవిన్యూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖల బాధ్యతలు కీలకంగా ఉంటాయన్నారు. గత ఎన్నికల్లో వివిధ శాఖల సమన్వయంతో ఎన్నికల విజయవంతానికి కృషి చేశారని, కాబట్టి రాబోయే ఎన్నికలను అదేవిధ:గా సమన్వయంతో



విజయవంతం చేయాలన్నారు. గత ఆరు నెలల నుండి బ్యాంకుల్లో ఎక్కువగా నగదు లావాదేవీలు జరిగిన వివరాలు, ఎక్కువ మొత్తంలో జరిగిన ఆన్లైన్ చెల్లింపులను అధికారులు చూడాలన్నారు. గత ఎన్నికల్లో ఎక్కువ నగదు పంపిణీ చేసిన ప్రాంతాలు అక్రమంగా మద్యం, ఎక్కడెక్కడ జరిగాయి. జిల్లాకు అంతరాష్ట్ర సరిహద్దులు ఉన్నాయా. ఎన్నికల సమయంలో ఫిర్యాదులు అందిన ప్రాంతాల సమాచారం గురించి చర్చించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అధికారులు అంకిత భావంతో పనిచేయాలి

మల్లాపూర్ - ప్రభాతవార్త :
అధికారులు అంకిత భావంతో పనిచేసినప్పుడే ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పేదప్రజలకు అందుతాయని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు తెలిపారు. శుక్రవారం మండలంలోని పాతదాంరాజ్పల్లి, సంగెం శ్రీరాంపూర్, ఓబులాపూర్ గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం మారిందని గత ప్రభుత్వ హయంలో పనిచేసినట్లు అధికారులు పనిచేస్తే కుదరదని పారదర్శకంగా పనిచేసి ప్రజలకు మరింత మేలు చేయాలని ప్రభుత్వ ఉద్దేశ్యం కూడా ప్రజలకు మేలు చేయడమేనని ఈ విషయాన్ని గుర్తించి అధికారులు విధులు నిర్వర్తించాలన్నారు. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని



కాంగ్రెస్ ద్వారానే పేదలకు మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పుంగ్ర శ్రీనివాస్రెడ్డి, మాజీ సర్పంచ్ ఉగజ్జి గంగారెడ్డి, బాపురెడ్డి, రాజగౌడ్, లింగం రాజరెడ్డి, శేఖర్రెడ్డి, రాజరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన గ్రామసభలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు




మెట్పల్లి - ప్రభాతవార్త :
మెట్పల్లి మండలంలోని రంగారావుపేట, విట్టంపేట్ గ్రామాల్లో శుక్రవారం జరిగినటువంటి ప్రజాపాలన గ్రామసభలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ మేరకు జువ్వాడి మాట్లాడుతూ అర్హులందరూ కూడా తమ దరఖాస్తులను ప్రజాపాలన కార్యక్రమంలో సమర్పించాలని కోరారు. అధికారులు కూడా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని గత ప్రభుత్వ పాలనలో వ్యవహరించిన విధంగా వ్యవహరించరాదని పేద ప్రజల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని పారదర్శకంగా పనిచేయాలని తెలిపారు. ఇట్టి అవకాశంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అధికారులు కూడా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులు గతంలో కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని దృష్టిలో పెట్టుకుని విధులు నిర్వర్తించాలని పేద ప్రజల సంక్షేమం దృష్ట్యా పారదర్శకంగా పనిచేయాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మహేశ్వర్రెడ్డి, నాయకులు అంజిరెడ్డి, అంజయ్య, చిరంజీవి, పూల్ సింగ్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న జువ్వాడి

మెట్పల్లి టౌన్ - ప్రభాతవార్త :
మెట్పల్లి పట్టణంలో 25వ వార్డులో జరిగిన ప్రజాపాలనలో భాగంగా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించి వార్డు ప్రజలకు ఆరు గ్యారంటీల గురించి కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు శుక్రవారం వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్గౌడ్, వార్డు కౌన్సిలర్ మర్రి సహదేవ్, యామ రాజయ్య, ఎండి షాకీల్, దుర్గం శేఖర్, కంబ సురేష్, సోమిడి శివ, ఇల్లెందుల రమేష్, వన్నెల శశి, సతీస్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.




## సందేహాలను నివృత్తి చేసుకోవాలి

**హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**నర్సింహులగూడెంలో దరఖాస్తుల స్వీకరణ పరిశీలన**




ఐనవోలు, జనవరి05, ప్రభాతవార్త
అభయహస్తం ఆరు గ్యారంటీల పథకాలను దరఖాస్తు చేసుకునే అర్హత గల లబ్ధిదారులకు ఎలాంటి సందేహాలు కలిగిన గ్రామస్థాయి అధికారులైన వివోఏలు, అంగన్వాడీ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద నివృత్తి చేసుకున్న తర్వాతనే దరఖాస్తులను సమర్పించాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని నర్సింహుల గూడెం, ముల్కలగూడెం గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో అభయహస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించి దరఖాస్తుల స్వీకరణ కౌంటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. దరఖాస్తు ఫామ్లో లబ్ధిదారుల వివరాల ను నమోదు చేసే విధి విధానాలను వివోఏలు, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నాగేశ్వరావు, ఎంపీడీవో వెంకటరమణ, తహసీల్దార్ విక్రమ్కుమార్, ఎంపీవో రఘుపతిరెడ్డి, ఆర్ఐ మల్లయ్య, డిప్యూటి తహశీల్దార్ రమేష్, ఏవో కవిత, ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత, సర్పంచ్ కట్కూరి సునీత, బండి పర్వతాలు, ఎంపీటీసీ పోలేపల్లి సరిత శంకర్రెడ్డి, అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కేఆర్ఎన్కు శుభాకాంక్షలు తెలిపిన సిసి గోలి కొమురయ్య



ఐనవోలు, ప్రభాతవార్త
ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో వర్ధన్నపేట నూతన ఎమ్మెల్యేగా విజయం సాధించిన కెఆర్ నాగరాజును శుక్రవారం నల్లబెల్లి గ్రామంలో సెర్ప్ సిసి గోలి కొమురయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఉద్యోగులు గ్రామైక్య సంఘాల ద్వారా వివోఏల సమన్వయ సహకారంతో పేద మహిళల ఆర్థిక సామాజిక అభివృద్ధికి అందిస్తున్న సేవలను ఎమ్మెల్యేకు వివరించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మాజీ సర్పంచ్ తాటికాయల ఆనందం, సీనియర్ నాయకులు పోలిసాని దేవేందర్రావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బిర్రు రాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటికాయల బిర్రు దిలీప్, సురేష్, బిర్రు భాస్కర్, జక్కి గోపాల్, సాయి ప్రవీణ్ పాల్గొన్నారు.

# మేడారం పనులు ప్రగతిలోకి రావాలి..!

**-రోడ్ల మరమ్మత్తులపై ఆలస్యం చేయకూడదు -పస్ర నుండి మేడారం వరకు పనులు నిర్లక్ష్యమే**

**-విఐపీల పార్కింగ్ పనులు ఆలస్యం ఎందుకు ? -ఐటిడిఏ గెస్ట్ హౌస్ వెనుక ఉన్న పార్కింగ్ స్థలం చిలకలగుట్ట పార్కింగ్ స్థలం పరిశీలన -అధికారులు సమన్వయం చేసుకుని పనిచేయాలి -ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఏ పీవో అంకిత్**





**మేడారం, ప్రభాతవార్త :**
మహాజాతర ముంచుకొస్తుంది. పనులన్ని ఆయా శాఖల అధికారులు చేపట్టిన పనులు ప్రగతిలోకి తేవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం మేడారం సందర్శించి జాతర పరిసరాల్లోని పనులు పరిశీలించారు. పస్ర నుండి నార్లాపురం మీదుగా కొత్తూరు వరకు గల రోడ్డు పనులను పరిశీలించారు. మరమ్మత్తు పనులను ఆలస్యం చేయకూడదని ఆదేశించారు. రోడ్డు పనులు ఇప్పటికే ఆలస్యం చేశారని, భక్తుల రద్దీ పెరిగినందున వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతాయని అన్నారు. అంతే కాకుండా వీఐపీలు వస్తున్నందున పారిశుద్ధ్యం పనులను, నార్లాపురం వరకు అయినందున నత్తనడకన చేయవద్దని పంచాయతీరాజ్ శాఖ అధికారులకు సూచించారు. అదేవిధంగా ఐటిడిఏ గెస్ట్‌హౌస్ వెనుక ఉన్న పార్కింగ్ స్థలం ఇది కాకుండా చిలకలగుట్ట వెనుక ఉన్న పార్కింగ్ స్థలం కూడా పరిశీలించారు. తాడ్వాయి మీదుగా వచ్చే వీఐపీలు శివరాంసాగర్ చెరువు వద్ద విడిది చేసే అవకాశం ఉన్నందున పార్కింగ్ స్థలాన్ని కూడా తొందరగా శుభ్రం చేయాలని సూచించారు. అంతేకాకుండా పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసినట్లు అయితే పనులన్ని సక్రమంగా జరుగుతాయని అన్నారు. జాతర సందర్భంగా చేపట్టిన పనులు ఫిబ్రవరి 1వ తేదీ లోపులోగా పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌డీఈ రవీందర్, ఏఈ భిక్షపతి, వ్యవసాయ అధికారులు, పోలీసు శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీకీ రాజైన తల్లికి బిడ్డనే.. పుట్టిన గ్రామం రుణం తీర్చుకుంటా : సీతక్క

**తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్న సీతక్క**

**గ్రామస్తులతో మంత్రి సీతక్క ఆత్మీయ సమ్మేళనం**

**శాలువాలు, బొకేలతో శుభాకాంక్షలు తెలిపిన గ్రామస్థులు**





**ములుగు, జనవరి 5, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రిగా డా. దనసరి అనసూయ సీతక్క మొదటి సారిగా తన స్వగ్రామం జగ్గన్నపేటకు శుక్రవారం వచ్చింది. ఆమెకు గ్రామస్థులు అందరు స్వాగతం పలికి శాలువాలతో, పుష్ప గుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ నేను మీ బిడ్డనని, పుట్టిన గ్రామం రుణం తీర్చు కుంటానని, ఢిల్లీకి రాజైన తల్లికి బిడ్డనేనని ఆమె తెలిపారు. ప్రజలు నాపై ఎంతో నమ్మకం పెట్టు కున్నారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ములుగు ప్రాంత ప్రజల అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ లను అమలు చేస్తానని ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకుని సంక్షేమ పథకాలు పొందాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కూచన రవళి రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, యునజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సూర్య, కిసాన్ కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోతు రవి చందర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, ములుగు టౌన్ ప్రసిడెంట్ చింతనిప్పుల బిక్షపతి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నూనేటి శ్యాం, ఉప సర్పంచ్ సదానందం, అర్రెం వెంకన్నతో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, ములుగు జిల్లా, బ్లాక్, మండల, గ్రామ స్థాయి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను కలిసిన జర్నలిస్టులు



**ములుగు, జనవరి 5, ప్రభాతవార్త :**
పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్కను ములుగు క్యాంపు కార్యాలయంలో ములుగు, వెంకటాపూర్ మండలాల జర్నలిస్టులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఆమె నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం చేపట్టాలని అన్నారు. ఇందుకు స్పందించిన సీతక్క మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తానని తెలిపారు. జర్నలిస్టుందరికి ఇంటి స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించేందుకు కృషి చేస్తానని ఆమె జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఎండీ. షఫీ అహ్మద్, బేతి సతీష్ యాదవ్, జాలిగం శ్రీనివాస్, పిట్టల మధు, దూడబోయిన రాకేష్, గుర్రం శ్రీధర్, సుంకరి సంపత్, భూక్య సునీల్, ఒద్దుల మురళి, సృజన్, సుమన్, వెంకన్న, హరీష్ తదితరులు పొ్గొన్నారు.

## నాగేపల్లికి చేరుకున్న అయోధ్య రామయ్య తలంబ్రాలు



**రామగిరి-ప్రభాతవార్త**
రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి అయోధ్య రామ మందిరం నుండి అయోధ్య రామయ్య తలంబ్రాలు శుక్రవారం చేరుకున్నాయి.అయోధ్య రామ మందిరం నుండి తీసుకువచ్చిన రాములవారి అక్షింతలు సర్పంచ్ కొండవే ఓదెలు యాదవ్ ఆద్వర్యంలో గ్రామస్తులతో కలిసి సెంటినరీకాలనీ లోని శ్రీకోదండరామాలయం నుండి నాగేపల్లి లోని శ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయం వరకు మహిళలు పెద్ద ఎత్తున మంగళ హారతులతో,డీజే సౌండ్స్ తో శోభయాత్ర నిర్వహించారు. హనుమాన్ ఆలయంలో తలాంబ్రాలు పెట్టి ప్రత్యేక పూజలు జరిపించారు.అనంతరం శనివారం ఉదయం ఇంటింటికి పంపిణీ చేయనున్నట్లు సర్పంచ్ తెలిపారు కర్,కొండవేణ ప్రభాకర్ యాదవ్ గ్రామస్తులు,మహిళలు పాల్గొన్నారు.

**ఏటూరునాగారం వార్త**
**మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం**

## తెలంగాణా ప్రజల కోసం 6గ్యారంటీలు

కాంగ్రెస్ పార్టీ పథకాలు ప్రజల కోసమే

ఫారాలు కూడా ప్రభుత్వమే అందిస్తుంది. మండవ రామక్రిష్ణ,




**మంగపేట జనవరి5, ప్రభాతవార్త**
తెలంగాణా ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో బాగంగా వరుస క్రమంలో హామీలను అమలు చేస్తున్నామని గత ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు విస్మరించారని మాజీ ఎంపీటీసీ సభ్యులు మండవ రామక్రిష్ణ అన్నారు. పంచాయితీ రాజ్, శిశు,సంక్షేమ శాఖామంత్రి సీతక్క ఆదేశాల మేరకు మంగపేట మండల కేంద్రంలో జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఏమైనా సమస్యలు ఉన్నాయని అని అడిగి కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలుసుకున్నారు. శుక్రవారం జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, మండల పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి సూచనల మేరకు గ్రామాల్లో ప్రజాపాలన ధరఖాస్తుల స్వీకరణ ఏవిధంగా జరుగుతుందని అధికారులు సహకరిస్తున్నారా అని ధరఖాస్తు దారులను రామక్రిష్ణ అడిగి తెలుసుకున్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా పాలనలో అభయ హస్తం6గ్యారంటీలు అమలు చేయడం ఎంతో ప్రతిష్టాత్మకంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని గఢీల పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని గరీబ్ పాలనలో ప్రజలు ఎంతో స్వేచ్చగా స ంతోషంగా ఉన్నారని ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజలకు సమానంగా, సమానత్వం, సమన్యాయం ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు పేద వారికి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రభుత్వ ఫలాలు అందుతాయన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాల కోసం ధరఖాస్తు చేసుకోవాలన్నా రూపాయలు 2వందల నుండి 5వందలు అయ్యోవన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ధరఖాస్తు ఫారం కూడా ఉచితంగా లబ్ధిదారుల ఇంటికే వెళ్ళి ఇచ్చే విధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకున్నారని ఆయన అన్నారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ధరఖాస్తు చేసుకునే విధంగా కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం బడుగు బలహీన వర్గాల కోసం, పల్లె ప్రజల కోసం, అణగారిన జనాల అభివృద్ధి కోసం ఏర్పడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఈకార్యక్రమంలో మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు హిదయతుల్లా, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లన్న, గ్రామ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, మాజీ సర్పంచ్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

**ములుగు, జనవరి 5, ప్రభాతవార్త :**
ములుగు మండలంలోని జగ్గన్నపేట లోని అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత, డిఆర్‌డిఏ పీడీ నాగపద్మజ లతో కలిసి శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంగన్‌వాడీ కేంద్రంలోని మౌళిక సదుపాయాల గురించి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రం మరమ్మతులు చేయించుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఐసిడిఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



# గరం..గరంగా!

**- సాదారణ మునిసిపల్ సర్వసభ్యా సమావేశం**
**- అధికారుల ఉదాసీనతపై ఎమ్మెల్యే జీఎస్సార్ ఆగ్రహం**
**- ఏజెండాలేని అంశాలపై సమావేశమేంటని మండిపాటు**
**- జిల్లా అధికారులు సైతం హాజరుకావాలని ఆదేశాలు జారీ**
**- తూతూ మంత్రంగా ముగిసిన సమావేశం**

*భూపాలపల్లి రూరల్, జనవరి 5 ప్రభాతవార్త:*

మునిసిపల్ సాదారణ సర్వ సభ్యాసమావేశం గరంగరంగా సాగింది. శుక్రవారం భూపాలపల్లి మునిసిపాలిటీ సమావేశ మందిరంలో మునిసిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి అధ్యక్షతన సాదారణ సర్వ సభ్యా సమావేశం జరిగింది. ఈ సమా వేశానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు




ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారుల తీరుపై మండి పడ్డారు. ఏజెండాలేమి లేకుండా ఈ సమావేశాలు ఎందుకని అసహనం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రం అయినప్పటికి జిల్లా స్థాయి అధికా రులెందుకు సమావేశానికి రావడం లేదని ప్రశ్నించారు. మరోమారు ఇలా జరగకుండా చూసుకో వాలన్నారు. అనంతరం పలువురు కౌన్సిలర్లు వారి వారి కాలనీల్లో నెలకొన్న సమస్యలను సభా దృష్టికి తీసుకరాగా సంబంధిత అధికారులు వివరణలు ఇచ్చారు.

**- పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసుకుందాం..**
**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

భూపాలపల్లిన్ల పట్టణాన్ని పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసుకుందామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. అభివృద్ధికి ప్రతీ ఒక్కరు సహకరించాలన్నారు. గతంలో అధికారులు చేసిన తప్పిదాలు మళ్లీ చేయకూడదని సూచించారు. రాబోయే వేసవి కాలన్ని దృష్టిలో పెట్టుకొని పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతీ ఇంటికి నీరు వచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. పైపులైన్ లీకేజీలు, రోడ్డు తవ్వకాలు లేకుండా చూడాలన్నారు. పట్టణంలో కుక్కలు, కోతల బెడద లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సత్యనారాయణరావు



ఆదేశించారు.

# చేతుల కష్టంతో తెల్లారే బతుకులు..!

**-పేదరికంతో కొట్టుమిట్టాడుతున్న కుటుంబం**
**-ఏ ప్రభుత్వం వచ్చినా ఏమున్నది చెప్పుకునేది**
**-రెక్కాడితే కానీ డొక్క నిండని పరిస్థితి నెలకొంది**
**-అడవి ఉత్పత్తులను సేకరించి వస్తువులను తయారు చేస్తాం**

*మేడారం, ప్రభాతవార్త :*

చేతుల కష్టంతో మేధరుల బతుకులు తెల్లారిపోతున్నాయి. దేవుడిపై భారం వేసి అడవి తల్లిని నమ్ముకుని తడికలు, చాడలు, గంపలు, బుట్టలు అల్లుకుని వాటిని చుట్టుపక్కల గ్రామాలలో అమ్ముకునే వారు. వచ్చిన డబ్బులతో నెలగాసం కొనుక్కొని జీవనం వెల్లదీస్తున్నారు. ఎక్కడో ఖమ్మం జిల్లాలో ఉంటున్న తాము పంటలు పండక ఉపాధి పనులు లేక రెండవ వందల ఏండ్ల కిందట ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం కాటాపురంలో బతకటానికి వచ్చాము. ఏ పేద మేధరి కుటుంబం అడవిలో సహజ సిద్ధంగా లభించే వెదురును తెచ్చుకుని వాటినే రకరకాల వస్తువులుగా అల్లుకుని జీవనం సాగిస్తున్నారు. ప్రజలకు ఇండ్లలో ఉపయోగపడే



నిత్యావసర వస్తువులు అల్లి అమ్ముకుంటారు. ఆ డబ్బులతో కుటుంబానికి నెలసరి కావాల్సిన బియ్యం, నూనె, ఉప్పు, పప్పులు సమకూ ర్చు కుంటారు. ఈ విధంగానే కాలం వెళ్ళదీస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలు నివసిస్తున్న ఈ క్రమంలో నిత్యా వసరంగా ఉపయోగపడే వస్తువులు, చాటలు, గంపలు, ఊతలు, తడికెలు, గొమ్ములు, విసన కర్రలు, చాపలు, వెదురుతో తయారు చేసే రక రకాల వస్తువులను పలు గ్రామాల ప్రజలు కొనుకుంటారు.

**-ఏ ప్రభుత్వం ఏ సహాయం చేయలేదు**

శతాబ్దాల కాలంగా చేతుల కష్టంపైనే ఆధారపడి జీవిస్తున్నాము. ఏ ప్రభుత్వం ఏమీ సహాయం చేయలేదు. ఏ పథకాలు మా కుటుంబానికి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. శనిగారపు రోమన్ బాబు పేదరికంతో ఎంతో కాలంగా కులవృత్తిపైనే ఆధా రపడి ఉంటు న్నాడు. ప్రజలకు కావాల్సిన వస్తు వులు అల్లడంలో భర్తకు సహాయ పడుతూ భార్య చేదోడు వాదోడుగా వస్తువులను అల్లుతుంది. ఇల్లు లేక గుడిసెలోనే కాలం వెళ్లదీస్తున్నారు.

**-మేదరుల బతుకులన్ని ఇంతేనా ..?**

పేదరికంలో ఉన్న మేదరుల బతుకులు ఇంతేనా అని ప్రజాప్రతినిధులను, అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఏండ్ల తరబడి మా జీవనంలో ఎలాంటి మార్పు లేదని, రెక్కాడితే కానీ, డొక్క నిండే పరిస్థితులు లేవంటున్నారు. అడవిలో విరివిగా లభించే వెదురు కలపను సేకరించి వాటితో రకరకాల వస్తువులను అల్లిన తరువాత చుట్టుపక్కల గ్రామాలకు సైకిల్‌పై వెళ్తాం. ప్రజలకు కావాల్సిన వస్తువులను అమ్ముకున్న డబ్బులతో కుటుంబ అవసరాల నిమిత్తం



నిత్యావసరాలకు వస్తువులు కొనుకుంటాం. తెలంగాణ ప్రభుత్వం అయిన మా కుటుంబ పేదరికాన్ని చూసి ఆదుకుంటారని భార్యభర్తలు ప్రభాతవార్త దృష్టికి తీసుకువచ్చారు.

# ప్రభుత్వం స్పందించి కేయూలో సమగ్ర విచారణ చేపట్టాలి

*ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త :*

కేయూలో లంచం తీసుకుంటు పట్టుబడిన కేయూ అసిస్టెంట్ రిజిస్ట్రార్ కిష్టయ్యను ఉద్యోగం నుంచి తొలగించి కేయూలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమగ్ర విచారణ జరిపించాలని పీడీఎస్‌యు రాష్ట్ర ఉపా ధ్యక్షులు బి.నరసింహారావు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా శుక్రవారం కేయూ మొదటి గేటు ముందు పీడీఎస్‌యు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో అశోక్, రమేష్, శ్రీను, పృధ్వి, రాజ్‌కుమార్, శంకర్, గౌతం, శేఖర్ పాల్గొన్నారు.

**-సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి..:**

కేయూలో జరుగుతున్న అక్రమాలను సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని టీటీఎస్ఎఫ్ అధ్యక్షులు వెంకన్న డిమాండ్ చేశారు. గత పదేళ్ల పాలన కాలంలో యూని వర్శిటీలలో ఎస్‌డీఎల్‌సీఈలో హాస్టల్ మెస్ విష యంలో ఎగ్జామినేషన్ బ్రాంచ్‌లో అనేక అవినీతి ఆరోపణలు వచ్చానా ప్రభుత్వం పట్టించు కోలేకపోవడం వల్ల వీసీలు ఇష్టారీతిన నిర్ణయాలు తీసుకుని యూనివర్శిటీలను అవినీతికి అడ్డాగా మార్చారని, ప్రభుత్వ యూనివర్శిటీలను అభివృద్ధి చేయకపోగా వాటిని భ్రష్టుపట్టించారని, ఈరోజు ఏసీబీ దాడులు జరగడం అవినీతికి పరాకాష్ట అన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి యూని వర్శిటీల గౌరవం, లక్ష్యం పూర్తిస్థాయిలో దిగజారి పోయిందన్నారు. వెంటనే విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు.

# రైలు కిందపడి యువకుడు ఆత్మహత్య

*గార్ల, జనవరి5 ప్రభాతవార్త:*

ఆర్ధిక ఇబ్బందులు తాళలేక రైలుబండి కిందపడి ఓయువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలోని డబ్బాలమోరి వద్ద శుక్రవారం జరిగింది. డోర్నకల్ జీఆర్పి ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం మండలపరిధి గుంపెళ్ళగూడెం గ్రామానికి చెందిన యువకుడు కల్లెం రాజు(26) ఇంట్లో ఆర్ధిక ఇబ్బందులను తట్టుకోలేక గార్ల రైల్వేస్టేషన్ సమీపంలోని డబ్బాలమోరి దిగువలైన్ వద్ద ఆదిలాబాద్ నుండి తిరుపతి వెళ్ళే కృష్ణాఎక్స్‌ప్రెస్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు పెర్కొన్నారు. అందిన సమాచారం మేరకు డోర్నకల్ రైల్వేపోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. డోర్నకల్ డిప్యూటి ఎస్ఎస్ పంకజ్‌కుమార్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఐదవ తరగతి ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోవాలి

*నర్సంపేట, జనవరి 5, ప్రభాతవార్త*



తెలంగాణ గిరిజన గురుకులాలలో ఐదవ తరగ తిలో ప్రవేశం కొరకు వరంగల్ జిల్లాలోని అర్హులైన విద్యార్థులు నేటి లోపు 06-01-2024లోపు దరఖాస్తు చేసు కోవాలని రిజినల్ ప్రాంతీయ సమన్వయకర్త డీఎస్ వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో వివిధ గురుకుల విద్యా లయాల సంస్థలచే నడపబడుచున్న (638) గురుకుల పాఠశాలల్లో ఐదవ తరగతి (ఇంగ్లీషు మీడియం తెలంగాణ స్టేట్ సిలబస్)లో ప్రవేశానికి దరఖాస్తులు కొర బడు చున్నాయన్నారు. 2, 4వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకో వడానికి అర్హులు ప్రవేశ పరీక్ష 11-2-2024 తేది11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించ బడుతుంద న్నారు. పరీక్ష తేదికి పది రోజుల ముందు నుండి హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకొనవచ్చన్నారు.

# మహబూబాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌కు అద్వైత్‌కుమార్‌సింగ్

*మహబూబాబాద్, ప్రభాతవార్త*



మహబూబాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా అద్వైత్‌కుమార్‌సింగ్ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఐడిఓసికి వచ్చిన కలెక్టర్‌కు జిల్లా అధికారులు స్వాగతం పలికారు. అనంతరం అధనపు కలెక్టర్ డేవిడ్, జెడ్పిసిఈవో రమాదేవి, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడివోలు, తహశీల్దార్లు, ఇతర శాఖల సిబ్బంది, పాత్రికేయులు నూతన కలెక్టర్‌ను కలసి బోకేలు, పుష్పగుచ్చాలు, స్వీట్లు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# గురుకులాల్లో ప్రవేశానికి నేడే చివరి అవకాశం

*మరిపెడ,జనవరి5,ప్రభాతవార్త*



గురుకుల పాఠశాలల్లో ఐదోవ తరగతి ప్రవే శాలకు ధరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు నర్సిం హులపేట (మరిపెడ) బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.సునిత తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి గాను ఐదో తరగతి ప్రవేశాలకు రూ.100 చెల్లించి ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 6న చివరి తేది అని అర్హులైన విద్యార్థులకు సకాలంలో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 11న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. గురుకుల పాఠశాలల్లో ఉచిత భోజనం, దుస్తులు, గ్రంథాలయం, మౌలికసదు పాయాలతో పాటు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలన్నారు.

# బస్టాండ్‌లో అల్పాహారం చేసిన మంత్రి

**-ఆరు గ్యారెంటీలపై ప్రతిపక్షాలు చేసే అపోహాలు నమ్మొద్దు**
**-మంత్రి పొన్నం**

*భీమదేవరపల్లి, ప్రభాతవార్త :*



మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూరు బస్టాండ్‌లో ప్రజలతో మమేకమై మంత్రి పొన్న ప్రభాకర్ అల్పాహారం చేశారు. శుక్రవారం ముల్కనూరు వ్యవసాయ బ్యాంకు అతిధి గృహంలో గురువారం రాత్రి బస చేసి శుక్రవారం తెల్ల వారు జామున కాలినడకన రోడ్‌షోలో పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చి అంబేద్కర్ చౌరస్తా వద్ద బస్టాండ్‌లో ప్రజలతో టిఫిన్ సెంటర్‌లో అప్పాహారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై అపోహాలొద్దని, ఖచ్చితంగా నెరవేర్చి పేద ప్రజలకు ఆరు గ్యారెంటీల ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ముల్కనూరు బ్యాంకు అధ్యక్షుడు అగిలిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, ఊసకోయిల ప్రకాష్, కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, ఒద్దుల సంపత్, నేతల మోహన్, గొల్లపల్లి రవీందర్, తాళ్ళపల్లి కిరణ్, మంగ రామచంద్రం, కొండకండ్ల సుదర్శన్‌రెడ్డి, తదితర మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరంగల్ టూ డిపోలో ఆర్టీసి ఉద్యోగుల వనభోజనాలు

ప్రభాతవార్త- బాలసముద్రం: ప్రభుత్వ ప్రవేశపెట్టిన ఆరు పథకాల్లో ఒకటైన మహాలక్ష్మి పథకం అమలు చేయుటలో ఆర్టీసి ఉద్యోగులు ముందుండి పనిచేయడంతో అనేక ఇబ్బందులకు గురై శారీరక శ్రమ చేస్తూ ఇబ్బంది పడుతున్న తరుణంలో వారి శ్రమను గుర్తించిన మేనేజ్మెంట్ ప్రతి డిపోలో వారికి కొంత ఊరట కోసం వనభోజనాలు ఏర్పాటు చేసి ఆటపాటలతో ఒకరోజు గడిపే విధంగా ప్రతి డిపోకు సర్కులర్ జారీ చేయడం జరిగింది. దీనిని పురస్కరించుకొని వరంగల్ టూ డిపోలో డి.సురేష్ డిపో మేనేజర్ నాయకత్వంలో ఈ కార్యక్రమం అమలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన



వరంగల్ రీజియన్ డిప్యూటి రీజనల్ మేనేజర్ శ్రీకేశరాజు భాను కిరణ్ మాట్లాడుతూ మేనేజ్మెంట్ మహాలక్ష్మి పథకంలో మీరు పడుతున్న ఇబ్బందులను గమనించి మీ ఉద్యోగు కోసం ప్రవేశపెట్టిన వనభోజనాలని ఆటపాటలతో విజయ వంతం చేయుటకు ప్రతి ఒక్కరు హాజరు అవ్వా లని, హాజరైన వారందరికి ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేశారు. అలాగే ఆటల పోటీలలో గెలిచిన ఉద్యోగులందరికీ బహుమతులు అంద జేశారు. ఈ కార్యక్రమానికి శ్రీభాస్కర్, వరంగల్ వన్ డిపో మేనేజర్ మోహన్‌రావు, హనుమకొండ డిపో మేనేజర్ దరమ్‌సింగ్, వరంగల్ టూ డిపో అసిస్టెంట్ మేనేజర్ జ్యోత్స్న, ఎంఎఫ్ అమల, ఎన్‌టిఐ ఏపీపీ కుమార్, ఆఫీస్ సూపరిండెంట్ సురేష్, సూపర్వైజర్లు, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ వి.ప్రభాకర్ అధిక సంఖ్యలో ఉద్యో గులు పాల్గొని ఆటపాటలతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నన్ను గెలిపించిన ప్రతి కార్యకర్తకు రుణపడి ఉంటా

**-నియోజకవర్గ అభివృద్దే నా ఎజెండా**
**-గోదారి జలాల నీళ్లు మల్లిస్తాం**
**-తప్పకుండా ఆరు గ్యారెంటీలు పక్క అమలు చేస్తాం**
**-కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్**

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

మండల కేంద్రానికి రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం మండల కేంద్రానికి వచ్చి స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కార్యకర్తలతో ర్యాలీతో స్థానిక గార్డెన్‌లో సమావేశం ఏర్పాటు చేసుకొని వివిధ గ్రామాల సమస్యలను కాగితం రూపంలో రాసివ్వాలని ఆయన తెలపడంతో 19 గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు, అధ్యక్షులు, ఉపాధ్యక్షులు రాతపూర్వక రాసిచ్చినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామానికి తప్పకుండా వస్తానాని, ఎలక్షన్‌లో తిరిగినట్టు ప్రతి గ్రామ గ్రామాన తిరుగుతానని, సమస్యలు తెలుసుకుంటానని సందర్భంగా అన్నారు. ప్రధానమైన సమస్యల దృష్టికి రాగా సమస్యలను పరిష్కరిస్తానని ఆయన అన్నారు.



గోదావరి జలాలుతోపాటు ఇతర ప్రధాన సమస్యలపై దృష్టి సారించాలని ఆయన అన్నారు. గ్రామాలలో ఉన్న సమస్యలు ఉన్నప్పటికీ తెలంగాణ వచ్చాక తెలంగాణ రాష్ట్రం అప్పులకుపైందని ఈ సందర్భంగా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో జీతాలు ఇవ్వలేని స్థితిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివాలా తీసిందని అన్నారు. వేల కోట్లు అప్పు తీర్చడంలో కష్టతరమని, రాబోయే రోజుల్లో పరిస్థితులను కట్టుదిట్టక పోతే తీవ్ర



స్థాయిలో ఉంటాయని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పు లక్షల కోట్లు వృధా అయిపోయాయని, బంగారు తెలంగాణలో సాధించింది శూన్యమైన అని ఈ సందర్భంగా అన్నారు. నాకు ఓటు వేసిన ప్రజలకు, కార్యకర్తలకు రుణపి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, మాజీ అధ్యక్షుడు సంతాజి రమణారెడ్డి, డాక్టర్ ప్రభాకర్, గోలి రాజేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శులు గూడెల్లి నవీన్ కుమార్, గొర్రె మహేందర్, కిసాన్ సెల్ అధ్యక్షులు పెండ్యాల తిరుపతి, డాక్టర్ రామకృష్ణ, రమేష్, తోకల శ్రీనివాస్, అనిల్ కుమార్, వెంకటేష్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదుకు పకడ్బందీగా చర్యలు

**-జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రజాపాలన దరఖాస్తులను పకడ్బందీగా ఆన్‌లైన్‌లో నమోదుకు చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ హాలులో ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తుల డేటాపై వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్లకు జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసేటప్పుడు దరఖాస్తుదారు పేరు, వారు ఏయే ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకున్నారు, రేషన్, ఆధార్‌కార్డుల వివరాలు, దరఖాస్తు పత్రంలో నమోదు చేసిన తదితర సమాచారాన్ని పక్కాగా డేటాను నమోదు చేయాలన్నారు. పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు



చేసేటప్పుడు ఎలాంటి తప్పులు లేకుండా ఆపరేటర్లు నమోదు చేయాలన్నారు. డిసెంబరు 28వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందన్నారు. ఈ రోజునుంచే డేటా ఎంట్రీని ప్రారంభించాలని ఆదేశించారు. జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను జనవరి 12 తేదీ నాటికి ప్రజాపాలన వెబ్‌సైట్‌లో అన్ని వివరాలు నమోదు చేసే విధంగా అధికారులు, ఆపరేటర్లు కృషిచేయా లన్నారు. ప్రజలనుంచి వచ్చిన దరఖాస్తులను అత్యంత జాగ్రత్తగా సరైన వివరాలతో డేటాను నమోదు చేయాలన్నారు. దరఖాస్తు దారుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసే డేటా ఆపరేటర్లు చాలా జాగ్రత్త వహించా లన్నారు. దరఖాస్తు ఫారాలను భద్రంగా ఉంచాలన్నారు. హైదరాబాద్‌లో శిక్షణ పొందిన ఆపరేటర్లు ప్రజాపాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను ఏవిధంగా ప్రజాపాలన వెబ్‌సైట్‌లో నమోదు చేయాలనే వివిధ అంశాలపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా జిల్లాస్థాయి శిక్షణ కార్య క్రమానికి హాజరైన ఆపరేటర్లకు వివరించారు. ఈ కంప్యూట రీకరణ కోసం జిల్లా అధికారులను ప్రత్యేకంగా నియమించినట్లు ఎలాంటి పొరపాట్లు జరగ కుండా వారు పర్యవేక్షిస్తారని తెలిపారు. ఈ కార్య క్రమంలో అదనపు కలెక్టర్ పర్మార్ పింకేశ్ కుమార్, డీఏవో వినోద్‌కుమార్, కలెక్టరేట్ ఏవో పి.రవీందర్, ఎన్ఐసీ జేడీ రాంప్రసాద్, ఈడీఎం దుర్గారావు, ఇతర అధికారులు, జిల్లాలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఆపరేటర్లు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

పాలకుర్తి మండలకేంద్రంలో అర్హులైన నిరుపేదలందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి మండలపార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్ అన్నారు. మండలంలోని రాఘవాపురం గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని, ప్రజలకు మేలు చేయాలన్నది కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశమని, గత పాలనకు భిన్నంగా రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో రాఘవాపురం సర్పంచ్ సోమశ్రీను, సేవాదల్ రాష్ట్ర కార్యదర్శి గుగ్గిళ్ల ఆదినారాయణ, గూడూరు మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య, ముస్కు శ్రీను, బత్తిని సురేష్, సోమ శ్రీకాంత్, సునావత్ హరినాయక్, పూజారి ఎళ్లగౌడ్, ఆకుల సైదులు, ముస్కు కొమురవెల్లి, బ్రహ్మానందం, నాం రాజయ్య, రాగం యాకయ్య, గూడూరు సోమయ్య పాల్గొన్నారు.

వరంగల్ వార్త

## కాకతీయ యూనివర్సిటీలో జరుగుతున్న అక్రమాలపై సిబిఐతో న్యాయ విచారణ జరిపించాలి

ప్రభాతవార్త-బాలసముద్రం:



కాకతీయ యూనివర్సిటీ అక్రమాలకు అడ్డగా మారిందని కేయూలో అసిస్టెంట్ రిజిస్ట్రర్ ఎల్. కృష్ణయ్య రూ.50000 వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ట్రాప్ చేసి పట్టుకున్నారు. ఈ ప్రబుద్దులు కృష్ణయ్య గతంలో ఆర్ట్స్ కళాశాలలో పనిచేస్తున్న సందర్భంలో అనేక అక్రమాలకు పాల్పడ్డాడని విచారణ కమిటీ వేసి విచారణలో అవినీతి చేసిందని తేలిన అదే మనిషిని ఇప్పటి వరకు అంచలంచలుగా నాలుగు పదవులు ఇచ్చి మరింత అవినీతికి పాల్పడేలా అతడిని ప్రోత్సహించారని ప్రస్తుతం బిల్డింగ్ డివిజన్, పబ్లికేషన్స్ సెల్, హాస్టల్, ఆఫీస్‌తో పాటు యూనివర్సిటీ ఆడిట్ ఆఫీస్ కూడా గతంలో అవినీతికి పాల్పడ్డ కృష్ణయ్యనే ఉండడం సిగ్గుచేటని గత ప్రభుత్వ అవినీతి మంటలు ఈ ప్రభుత్వంలో కూడా ఆరకపోవడం విద్యార్థుల భవిష్యత్తుకు గొడ్డలిపెట్టని దీని వెనుక వందల కోట్ల అవినీతి దాగి ఉందని దీని వెనుక దాగి ఉన్న పెద్ద తిమింగలాలు బయటకు రావాలంటే వెంటనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు అనుములు రేవంత్‌రెడ్డి తక్షణమే స్పందించారు.

## దడువాలయిల సమస్యలను పరిష్కరిస్తాం

**కలెక్టర్ ప్రావీణ్య**

ప్రభాతవార్త, వరంగల్ :

వరంగల్ మార్కెట్ కమిటీలో పని చేస్తున్న దడువాయి చార్జీల పెంపుపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం ద్వారా నిర్ణయం తీసుకుంటామని వరంగల్ కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కన్ఫరెన్స్ హాల్‌లో వరంగల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ పని చేస్తున్న దడువాయిల చార్జ్‌ల పెంపుపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షతన వహించిన కలెక్టర్ మాట్లాడుతూ దడువాయిల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. దుడుయిల చార్జీల పెంపుపై ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కమిటీ ఆమోదం మేరకే నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, జిల్లా మార్కెట్ కమిటీ అధికారి ప్రకాష్‌రావు, జిల్లా సివిల్ సప్లై అధికారి చందన్‌కుమార్, మార్కెట్ అధికారులు,పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తుల డాటాఎంట్రీని పరిశీలించిన కలెక్టర్

జనగామ రూరల్, జనవరి 5 ప్రభాతవార్త :



జనగామ జిల్లాకేంద్రంలో ప్రజా పాలన ఆరు గ్యారంటీలకు సంబం ధించిన దరఖాస్తుల డేటాను క్రీస్తుజ్యోతి కళాశాలలో కంప్యూట రీకరణ చేస్తున్న జనగామ మున్సిపాలిటీ, జన గామ రూరల్‌కు సంబం ధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ పర్మార్ పింకేశ్‌కుమార్ శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మూడు నియోజకవర్గాలు పన్నెండు మండలాలు, ఒక మున్సిపల్ పరిధిలో ప్రజాపాలన ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణలో భాగంగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్న డేటాను ప్రజాపాలన ప్రత్యేక వెబ్‌సైట్‌లో నమోదు చేయుటకు పకడ్బందీగా ఏర్పాట్లు చేశామన్నారు.




# అత్యాచారం కేసులో వ్యక్తికి 20ఏళ్ల జైలుశిక్ష

**- 80వేల జరిమానా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

మైనర్ బాలికపై అత్యాచారం చేసిన కేసులో జనగామ జిల్లా చీటకోడూరు గ్రామానికి చెందిన బొట్ల ప్రసాద్ (35) అనే వ్యక్తికి 20ఏళ్ల జైలుశిక్షతోపాటు రూ.80వేల జరిమానా విధిస్తూ జనగామ జిల్లా పోక్సోకోర్టు న్యాయమూర్తి డి.రవీంద్ర శర్మ శుక్రవారం తీర్పు వెలువరించారు. అదేవిధంగా బాధితురాలుకు నాలుగులక్షల రూపాయల నష్టపరిహారం అందించాలని డీఎల్ఎస్‌హెచ్‌కు సిఫార్సు చేయడం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.. జనగామ జిల్లా చిటకోడూరు గ్రామానికి చెందిన వడ్లకొండ బొట్లప్రసాద్ అనే వ్యక్తి సూర్యపేట రోడ్డులో ఉన్న ఓ ఇంటిలో స్రవంతి ఎముకల దవఖానలో ఆయుర్వేద డాక్టర్‌గా చలామణి అవుతుండేవాడని, ఇదే క్రమంలో ఒకరోజు బాధితురాలు తల్లికి ఆరోగ్యం బాగాలేనందున ఆస్పత్రికి వెళ్లగా నిందితుడు బాధితురాలును పరీక్షించి అమ్మాయి ఏదని, బాధితురాలును నాలుగువారాలు రావాలని తిప్పాడనితెలిపారు. ఈసందర్భంగా సదరు ప్రసాద్ బాధితురాలి ఆర్థిక పరిస్థితి తెలుసుకుని తన దగ్గరకు వచ్చే పేషెంట్లకు చిట్టీ రాసే ఉద్యోగం ఇస్తానని అందుకు నెలకు రూ.5వేలు ఇస్తానని బాధితురాలుకు మాయమాటలు చెప్పి పనిలో పెట్టుకున్నాడని, మూడునెలల వరకు జీతం ఇచ్చాడని, అనంతరం నిందితుడు ఒకరోజు తనకు తల్లిదండ్రులు లేరని ఇంకా తనకు పెండ్లికాలేదని మాయమాటలు చెప్పి ఆస్పత్రిలో బలవంతంగా అనుభవించాడని, ఆతరువాత బాధితురాలును పెళ్లిచేసుకుంటానని చెప్పి ఐదునెలల గర్భవతిని చేశాడని తెలిపారు. సదరు బాలిక నిందితుడిని పెళ్లిచేసుకోవాలని అడిగితే అదే సంవత్సరం 2019లో దుర్గమ్మ గుడికి తీసుకొని వెళ్లి పెళ్లిచేసుకున్నాడన్నారు. వారంరోజుల తరువాత ఫోన్‌చేసినా సరిగా మాట్లాడకుండా తప్పించుకున్నాడని బాధితురాలు అతని గురించి తెలుసుకోగా సదరు నిందితుడికి ఇంతకుముందే ఇద్దరు భార్యలు, నలుగురు పిల్లలు ఉన్నారని తెలిసి జనగామ పోలీస్‌స్టేషన్‌లో దరఖాస్తు ఇవ్వగా అప్పటి సీఐ మల్లేశం రేప్‌కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కేసు విచారణలో న్యాయం స్థానం సాక్ష్యులను, వైద్యులు తదితర నివేదికలను పరిశీలించిన పిదప నేరస్తుడికి 20ఏళ్ల జైలుశిక్షతోపాటు రూ.80వేల జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముత్యాల స్టీఫెన్ వాదించగా భరోసా న్యాయ సలహాదారులు సిహెచ్.నీరజ, జనగామ డీసీపీ,ఏసీపీ, సీఐ సూచనలతో కోర్టుకానిస్టేబుల్ బి.రమేష్, తిరుపతి సాక్షులను న్యాయస్థానంలో ప్రేశవ పెట్టారన్నారు.



## అభయహస్తం డబ్బులు తిరిగి చెల్లించాలి

*జనగామ టౌన్, జనవరి 5 ప్రభాతవార్త :*



డ్వాక్రా పొదుపు గ్రూపులో సభ్యుల నుంచి గతంలో అభయహస్తం డబ్బులు కట్టించుకున్నారని, వారికి డబ్బులు తిరిగి చెల్లించాలని ఐద్వా జిల్లా ముఖ్యనాయకురాళ్లు డిమాండ్ చేశారు. జనగామ జిల్లాకేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఐద్వా జనగామ జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య ఆధ్వర్యంలో ఐద్వా జిల్లా ముఖ్యనాయకురాళ్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అహల్య మాట్లాడుతూ తెలంగాణ కొత్తప్రభుత్వం ఏర్పడిన తరువాత ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని, జిల్లాలో బస్సుసౌకర్యం లేని ప్రతీ గ్రామానికి బస్సుసౌకర్యం కల్పించాలని డిమాండ్‌చేశారు. అదేవిధంగా ఆర్‌టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులు హైవేరోడ్లపై మాత్రమే ఆపుతున్న పరిస్థితి గ్రామాల నుంచి విద్యార్థులు కాలేజీకి స్కూల్‌కు వెళ్లే సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అదనపు బస్సులను కేటాయించాలని తెలిపారు. ఉద్యోగాలు చేస్తున్న మహిళలకు రూ.500లకే గాయస్ సిలిండర్ వర్తించదని అంటున్నారని, గ్యాస్ కనెక్షన్ ఉన్న ప్రతీ కుటుంబానికి రూ.500లకే కేటాయించాలని డిమాండ్‌చేశారు. డ్వాక్రా పొదుపు గ్రూపులో సభ్యుల నుంచి గతంలో అభయహస్తం డబ్బులు కట్టించుకున్నారని, వారికి డబ్బులు తిరిగి చెల్లించాలని, అభయహస్తం ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన ప్రతీ కుటుంబానికి ఐదు గ్యారంటీలను అమలు చేయాలన్నారు. గత తొమ్మిదేళ్లుగా రేషన్‌కార్డులు లేని వారికి వెంటనే అందించాలన్నారు. సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ చీర రజిత, పట్టణ కార్యదర్శి పొన్నాల ఉమ, అధ్యక్షులు కొండ వరలక్ష్మి, బూడిద అంజమ్మ, సిహెచ్.శ్రీలత, గడ్డం చంద్రకళ, ఎస్‌కె.తబస్సుం, బిట్ల లక్ష్మి, ఎ.మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలలో ఐదుగురు డిబార్

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 5 ప్రభాతవార్త :*

శుక్రవారం జరిగిన డిగ్రీ సెమిస్టర్ పరీక్షలో ఐదుగురు విద్యార్థులను మాల్‌ప్రాక్టీసు కింద బుక్ చేసినట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ ఎం.తిరుమలదేవి ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో ఉమ్మడి ఆదిలాబాద్ కళాశాల నుంచి ముగ్గురు, ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి ఇద్దరు ఉన్నట్లు, నిబంధనల ప్రకారం విద్యార్థులపై చర్యలు ఉంటాయని వారు తెలిపారు.

**- ఈకామర్స్ ప్రశ్నపత్రంలో తప్పుకు మూడుమార్కులు అదనంగా కలుపుతాం..:**

డిగ్రీ ఈ-కామర్స్ ప్రశ్నపత్రంలో రెండుసార్లు ఒకేప్రశ్న ప్రచురితమైనదానికి పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, సంబంధిత పాఠ్య ప్రణాళిక అధ్యక్షుడు అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి విషయాన్ని నిర్ధారించి విద్యార్థుల సౌకర్యార్థం బీకామ్ ఐదవ సెమిస్టర్, పేపర్ 3 ఈకామర్స్ సబ్జెక్టులో ప్రతీ విద్యార్థికి మూడుమార్కులు అదనంగా అవార్డు చేస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగిందని పరీక్షల నియంత్రణ ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ ఎం.తిరుమలదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ తప్పిదంపై నిబంధనల ప్రకారం సంబంధిత ఉద్యోగులపై చర్యలు కూడా ఉంటాయని ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు.

## ఎమ్మెల్యే కడియంను కలిసి శుభాకాంక్షలు తెలిపిన గుడివంశీధర్‌రెడ్డి

*లింగాలఘణపురం, జనవరి 5 ప్రభాతవార్త :*

మాజీ మంత్రి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినట్లు లింగాలఘణపురం జడ్పీటీసీ, బీఆర్ఎస్‌పార్టీ రాష్ట్రనాయకులు గుడివంశీధర్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో మాజీ మంత్రి, నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మండల సర్పంచ్‌లతోపాటు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ చేశామన్నారు. అనంతరం మండలంలోని సర్పంచ్‌ల సమస్యల పట్ల పరిష్కారానికి సహకరించాలని కోరామని తెలిపారు. నేలపోగుల గ్రామసర్పంచ్ దూసరి గణపతి, నెల్లుట్ల సర్పంచ్ చిట్ల స్వరూపరాణి భూపాల్‌రెడ్డి, గుమ్మడవెల్లి సర్పంచ్ కత్తుల శ్రీపాల్‌రెడ్డి, చౌదరపల్లి పూర్ణచందు, నాయిని సురేందర్‌రెడ్డి, తుంగ నాగరాజు, కేమిడి యాదగిరి, వెంకటేశ్, కొత్తకొండ గంగాధర్, కొమ్మరాజుల నరసింహా, గొరిగెరాజు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి ఉపన్యాస పోటీలకు ఆహ్వానం

*జనగామ రూరల్, జనవరి 5 ప్రభాతవార్త :*

నెహ్రూ యువ కేంద్రం వరంగల్, క్రీస్తు జ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వారి సంయుక్త ఆధ్వ ర్యంలో మైభారత్- వికాసిత్ భారత్2047 అనే అంశంపై ఈనెల 9న ఉదయం 9.30గంటలకు జనగామ జిల్లాస్థాయి ఉపన్యాస పోటీని క్రీస్తుజ్యోతి కళాశాలలో నిర్వహించనున్నట్లు నెహ్రూ యువకేంద్రం వరంగల్ యువజన అధికారి చింతల అన్వేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1995, జనవరి 12నుంచి 2009,జనవరి 12మధ్యకాలంలో జన్మించిన యువతీ యువకులు 15నుంచి 29వయసుగల జనగామ జిల్లా నివాసులు మాత్రమే ఈ పోటీలో పాల్గొనేందుకు అర్హులని, తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషలలో పాల్గొనవచ్చునని, జిల్లాస్థాయిలో ప్రథమ విజేతను రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తామని, విజేతకు ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందచేస్తామన్నారు. అదేవిధంగా పోటీలో పాల్గొన్న వారందరికి కూడా సర్టిఫికెట్లను ప్రధానం చేస్తామని తెలిపారు. ఆసక్తి గల యువతీ యువకులు విద్యార్థులు ఈనెల 8న సాయంత్రం 5గంటలలోపు మైభారత్ పోర్టల్ లింక్‌పైన క్లిక్‌చేసి పార్టిసిపేట్ బటన్ క్లిక్‌చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు ప్రోగ్రాం ఇన్‌చార్జి నాగరాజుకు చెందిన 9390885863 నంబర్‌పై వాట్సప్ ద్వారా లేదా గుగూల్ షీట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

## చండిక అమ్మవారికి ప్రత్యేకపూజలు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



పాలకుర్తి మండలకేంద్రంలోని స్వయంభువు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయప్రాంగణంలోని ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ చండిక అమ్మవారికి అత్యంత ప్రియమైన శుక్రవారం సందర్భంగా దేవాలయంలో అమ్మవారికి అభిషేకం, అలంకరణ అనంతరం హారతి సమర్పించి భక్తులకు ఆశీర్వచనంతోపాటు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న, పూజారి దేవగిరి అనిల్‌శర్మ, భక్తులు పాల్గొన్నారు.

## వ్యాపారంలో పోటీ స్నేహపూర్వకంగా సాగాలి

*చుంచుపల్లి, జనవరి 5 - ప్రభాతవార్త:*

వ్యాపారంలో పోటీ స్నేహపూర్వకంగా సాగాలని, ఏజెన్సీ ప్రాంతాలకు కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో కార్పోరేట్ స్థాయి వ్యాపార సంస్థలు స్థాపించడం అభినందనీయమని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మండల పరిధిలోని విద్యానగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన రాంరాజ్ కాటన్ షాపింగ్ హాల్‌ను ఆయన ప్రారంభించారు. కార్పోరేట్ స్థాయిలోని వ్యాపారులను స్వాగతిస్తున్నామని, వ్యాపారాభివృద్ధితోనే ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని, పరిసర ప్రాంతాలు అభివృద్ధి సాధిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, నాయకులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు వాసిరెడ్డి మురళి, గనిగల్ల వీరస్వామి, బానోత్ గోవిందు, యాంద్ర మహేష్, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు

*కొత్తగూడెం, జనవరి 5 - ప్రభాతవార్త:*

భారత రాజ్యాంగంలో 5వ షెడ్యూల్ ప్రాంతమైన అన్నపురెడ్డిపల్లి మండలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం షెడ్యూల్ ప్రాంతంలో ఉద్యోగాలు గిరిజనులతో భరీనత చేయాల్సి ఉండగా ఏజెన్సీ చట్టానికి విరుద్దంగా గత హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాస్ సమీప బంధువైన బీసీ సామాజిక వర్గానికి చెందిన దుర్గాభవాని అనే ఆమెకు ఏఎన్ఎం ఉద్యోగం ఇవ్వడంపై విచారణ జరిపించాలని ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు కోరారు. వైద్య ఆరోగ్యశాఖలో జరిగిన అవకతవకలపై పూర్తి విచారణ జరిపించాలని మెమోరాండం అందించారు. రాజేష్ నాయక్, కుశాల్ నాయక్, పాల్గొన్నారు.

# అభయహస్తం సద్వినియోగం చేసుకోండి

**నర్సంపేట, జనవరి 5, ప్రభాతవార్త**

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో అభయ హస్తం పథకంను అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్ అన్నారు. నర్సంపేట పట్టణంలో 20, 21 డివిజన్‌లలో ప్రజాపాలన కార్యక్రమంలో మున్సిపాలిటీ కమీషనర్ ప్రజానలన అధికారులు ఎంఈవో రత్నమాలు, ఏవోటీ.క్రిష్ణకుమార్‌తో కలిసి పాల్గొని అభయహస్తం దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం వేముల సాంబయ్యగౌడ్ మాట్లాడుతూ పథకాలు అమలులో అక్రమాలకు తావులేదని, ప్రజలు ఆందోళన చెందవద్దని రేపటి వరకు ప్రజలకు అప్లికేషన్ అవకాశం ఉందని ఇది ఆరంభం మాత్రమేనని ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ఇలాంటి ప్రజాపాలన కార్యక్రమాలు కొనసాగుతాయి దరఖాస్తు చేసుకొని వారు మళ్లీ చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందని ఆధార్ కార్డులో ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ అని అభ్యంతరం ఏమి ఉండదని దాని కోసం మీసేవ సెంటర్ల వద్ద ఆధార్ సెంటర్‌ల వద్ద గుమి కూడాల్సిన అవసరం లేదని అర్హులన ప్రతి ఒక్కరికి పథకాలు వస్తాయని నర్సంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే మాధవరెడ్డి నాయకత్వంలో ప్రజలకు పథకాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు మున్సిపాలిటీ అధికారులు, మాజీ వార్డు మెంబర్ గాజుల రమేష్, 21వ డివిజన్ కాంగ్రెసన పార్టీ నాయకులు దండెం రతన్‌కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు వేముల సారంగంగౌడ్, పట్టణ కార్యదర్శి కొంగేస మదన్, నాంపెల్లి వెంకటేశ్వర్లుగౌడ్, సాయిపటేల్, ఉత్తంకుమార్, జీజుల కార్తిక్ పాల్గొన్నారు.



# ముత్తోజిపేటలో రైతులకు అవగాహన సదస్సు

**నర్సంపేట, జనవరి 5, ప్రభాతవార్త**

మండలంలోని ముత్తోజీపేట గ్రామంలో నర్సంపేట పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఇఫ్కో నానో యూరియా, ఇఫ్కో నానో యూరియా డిఏపి కంపెనీ ఇఫ్కో జిల్లా మేనేజర్ విశాల్ షిండేచే రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విశాల్ షిండే మాట్లాడుతూ ఎళ్ల తరబడి రసాయనిక ఎరువులు అధిక మొత్తంలో రైతులు వినియోగిస్తున్నారు. ఇది ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా భావించి ప్రభుత్వం డీఏపి తయారు చేయాల్సిందిగా నిర్ణయించిందన్నారు. ఇది రెండేళ్ల క్రింద యూరియాను మార్కెట్లోకి విడుదల చేసింది ఇప్పుడు డిఏపిని కూడా



మార్కెట్లో విడుదల చేసిందని అన్నారు. వీటిని ద్రవ రూపంలో రైతులకు రవాణా ఛార్జీలు, ప్రభుత్వానికి గోదాముల కిరాయిలు కూడా తగ్గుతాయని అంతేకాకుండా రైతులకు పెట్టుబడి కూడా చాలావరకు తగ్గుతుందని అన్నారు. ఒక ఎకరానికి అర లీటర్ నానో డీఏపీ సరిపోతుందన్నారు. దీని ఖర్చు 600 తో అయిపోతుంది శాస్త్రవేత్తలు చెబుతున్నారు. రసాయనిక ఎరువులు ఒక ఎకరానికి రెండు డీఏపీ బస్తాలు అవసరం ఉంటుంది. దాని ఖర్చు సుమారు 3వేల దాకా అవుతుందని, ఇఫ్కో డిఏపి అయితే అర లీటర్ మాత్రమే సరిపోతుందని దీంతో రైతుకు డబ్బు ఆదావుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట సహకార సంఘం చైర్మన్ మోర్తాల మోహన్‌రెడ్డి, రైతులు గంగిడి మోహన్‌రెడ్డి, చెట్ల రమేష్, మట్ట బుచ్చిరెడ్డి, మోహన్‌రెడ్డి, అశోక్, గంగిడి శ్రీనివాస్‌రెడ్డి, కంపెల్లి విజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి



ఎంపిడివో విజయ్‌కుమార్

**నల్లబెల్లి, జనవరి 5, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అభయహస్తం ప్రజాపాలన గ్రామ సభల్లో అర్హులైన నిరుపేద ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని స్థానిక ఎంపిడివో విజయ్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని నారక్కపేట గ్రామంలో రైతు వేదిక భవనంలో సర్పంచ్ వక్కల మల్లక్క అధ్యక్షతన ప్రజాపాలన కార్యక్రమంపై తెలంగాణ సాంస్కృతి సారథి కళాకారులు నెల్లుట్ల సుమన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆరు గ్యారంటీ పథకాలపై ప్రజలు ఏవిధంగా దరఖాస్తు చేసుకోవాలో కళాజాత బృందం పాటలు, పల్లెసుద్దుల ద్వారా తెలియజేశారు. గ్రామస్తులకు దరఖాస్తులకు సంబంధించిన ఇబ్బందులు ఏవి తలెత్తకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శులను ఎంపిడివో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ వద్దూరి రమేష్, కళాజాత సభ్యులు తాళ్ల సునీల్, యోచన, గాదెపాక బాబు, పడిదెం రాజేందర్, బరిగెల రవీందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో కొనసాగుతున్న ప్రజాపలన



**చెన్నారావుపేట, జనవరి 5, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం విజయవంతంగా కొనసాగుతుంది. జోజిపేటనారాయణతండా గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆంధ్ర విజయరాణి, బాలజోజి ఆధ్వర్యంలో అలాగే పత్తినాయక్‌తండాలో సర్పంచ్ జాటోతు కుమారస్వామి, సూర్యపేటతండాలో సర్పంచ్ దారావత్ కిషన్‌ల ఆధ్వర్యంలో ప్రజాపాలన గ్రామ సభలు కొనసాగాయి. ఐదు గ్యారంటీల కోసం దరఖాస్తుల ప్రక్రియ కొనసాగింది. ఈ సందర్భంగా అధికారులు వారికి పలు సలహాలు సూచనలు అందించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పత్తి నాయక్, ఎంపిటిసి కదారి సునిత సాయిలు, తహసీల్దార్ ఫణికుమార్, ఎంపిడివో భారతి, ఎంపివో శ్రీధర్‌రాజు, సూపరిండెంట్ దయాకర్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు మంజుల, రాధ, కార్యదర్శులు పాల్గొన్నారు.

## అయోధ్య రామమందిర తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్షింతల వితరణ

**నర్సంపేట, జనవరి 5, ప్రభాతవార్త**

నర్సంపేట రామాలయం దేవస్థానం నుండి అయోధ్య శ్రీరాముని పూజిత అక్షింతలను రామాలయం పూజారి నాగరాజు ప్రత్యేక పూజలు నిర్వహించి పూర్ణ కుంభాలతో కార్యక్రమం ప్రారంభం చేశారు. ఈ అక్షింతల వితరణ రామాలయంలో ప్రారంభం అయి అంబేద్కర్ సెంటర్ మాధన్నపేట రోడ్డు మీదుగా మల్లంపల్లిరోడ్డు వరకి వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయోధ్య క్షింతల వితరణ నర్సంపేట సమితి సభ్యులు, వివిధ హిందు సంఘాలు రామభక్తులు పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

## రామనామ జపంతో మారుమ్రోగిన ముద్దునూరు గ్రామం



**దుగ్గొండి, జనవరి 5, ప్రభాతవార్త**

మండలంలోని ముద్దునూరు గ్రామంలో శ్రీరామ సంకీర్తనల జపంతో భక్తుల కోలాహలంతో శ్రీరామ అక్షత శోభాయాత్ర శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. అయోధ్య రామమందిర తీర్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామానికి వచ్చిన సీతారాములోరి అక్షతలను, గ్రామంలో ఇంటింటికి భక్తులు వితరణ చేశారు. గ్రామంలోని ఇంటింటికి వెళ్లిన అక్షతలకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికడంతో పాటు జల ఆరగింపు చేశారు. రామనామ సంకీర్తనలు అంజనేయస్వామి దండకాలతో ముద్దునూరు గ్రామ భజన పారవశంతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సర్పంచ్ రేవూరి సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మాచర్ల దేవేందర్‌గౌడ్, మాజీ ఎంపిటిసి బల్లెపల్లి రాము, టెంపుల్ చైర్మన్ కొంగర కరుణాకర్, రేవూరి వీరేందర్‌రెడ్డి, చేరాలు, సుమన్, సాంబయ్య, భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**చెన్నారావుపేట, జనవరి 5, ప్రభాతవార్త**

గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని లింగగిరి గ్రామ సర్పంచ్ మాదారపు భాస్కర్ అన్నారు. కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని గ్రామసర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు కావడం ఎంతో సంతోషమన్నారు. ఈ కేంద్రం ద్వారా శిక్షణ పొంది మహిళలు స్వయం ఉపాధిలో రాణించాలన్నారు. తద్వారా కుటుంబానికి ఎంతో ఆర్థిక సపోర్టు లభిస్తుందన్నారు. అరుణాదేవి, రేణుకదేవి, లక్ష్మణ్‌ఉషాదేవిల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాసరావు, శ్రీను, టెక్నికల్ మేనేజర్ సంతోష్, మైదం చిరంజీవి, అంగన్వాడీ టీచర్ పూల తదితరులు పాల్గొన్నారు.

## పెరిక సంఘం అధ్యక్షుడిగా దేవేందర్

**చెన్నారావుపేట, జనవరి 5, ప్రభాతవార్త**

మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో పెరికసంఘం నూతన కమిటిని సభ్యులు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఉప్పుల దేవేందర్, కార్యదర్శిగా చింతం మహేందర్‌లు ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా లక్క సాంబయ్య, సభ్యులు శిరంశెట్టి రమేష్, చింతం రాజేందర్, లక్కార్సు రాకేష్‌లు ఉన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ అందరి సహకారంతో సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. కుల సభ్యులంతా ఐక్యతను చాటుకోవాలన్నారు. తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.





జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## విద్యా సదస్సును విజయవంతం చేయండి

నర్సింహులపేట,జనవరి 5, ప్రభాతవార్త



టిపిటిఎఫ్ తొర్రూరు జోన్ ఆధ్వర్యంలో ఈ నెల 7న తొర్రూరు ఎల్‌విఆర్ గార్డెన్‌లో నిర్వహించే విద్యా సదస్సును విజయవంతం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జడిఎచ్‌ఎస్ పాఠశాలలో విద్యా సదస్సుకు సంబంధించిన కరపత్రాలతోపాటు క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. పాఠశాల ఎచ్‌ఎం రామ్మోహన్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, సీనియర్ నాయకులు వెంకట్రాం నర్సయ్య, రమేష్, బిక్షం, యాకన్న, శేఖర్, మహేందర్, బాలాజీ, రాజు, నెహ్రూ, సంధ్య, పద్మావతి, జనిత, సుజాత, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ

ఇనుగుర్తి,జనవరి 5, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని జడ్పిఎచ్‌ఎస్ పాఠశాలలో శుక్రవారం టిపిటిఎఫ్ డైరీ, క్యాలెండర్‌తోపాటు ఈ నెల 7న తొర్రూరులో నిర్వహించే విద్యా సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ సంబంధించిన కరపత్రాలను సంఘం మండల అధ్యక్షులు గుండు సురేందర్ ఆవిష్కరించారు. పాఠశాల ఎచ్‌ఎం రూపారాణి, మండల ప్రధాన కార్యదర్శి కదిరె ప్రభాకర్, ఉపాధ్యక్షులు కొమ్ము రాజేందర్, కార్యదర్శి కోటేశ్వర్, సారంగ పాణి, సభ్యులు శ్రీశైలం, వెల్దండి సతీష్ ఉపాధ్యాయులు దేవేందర్, యాకయ్య, కుమారస్వామి, నారాయణ, పాష, శిరీష పాల్గొన్నారు.

## విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ

ముగుళ్ళపల్లి,జనవరి5,ప్రభాతవార్త :

మండలంలోని మొట్లపల్లి, పిడిసిల్ల, వర్లపల్లి గ్రామల్లోని పాఠశాల విద్యార్థులకు పిడిసిల్ల సర్పంచ్ నైనకంటి ప్రభాకర్ రెడ్డి, సోదరులు కిషన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి లు వారి తండ్రి దివంగత నైనకంటి రంగా రెడ్డి స్మారకార్థం శుక్రవారం డిక్షనరిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తమ తండ్రి గుర్తుగా వివిధ సామాజిక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాదం సురేష్, ఉపాధ్యాయులు సాజిత్, శ్రీనివాస్, రవిందర్, రాజమొగిళి, నర్సింహస్వామి, స్వరూప తదితరులు పాల్గోన్నారు.



## పెండింగ్ బిల్లులు చెల్లించాలి

### - కలెక్టర్‌కు ఎస్ఎఫ్ఐ నాయకుల వినతి

భూపాలపల్లి రూరల్, జనవరి 5 ప్రభాతవార్త:



గత కొద్ది రోజులుగా పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలు, డైట్ బిల్లులు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ బీసీ సంక్షేమ శాఖల పరిధిలో 5485 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇట్టి బకాయిలు సకాలంలో చెల్లించి విద్యార్థుల అభ్యున్నతికి తోడ్పాటును అందించాలని ఆయన కోరారు. ఆయన వెంట ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి కరుణాకర్ తదితరులు ఉన్నారు.

## విద్యాసదస్సును జయప్రదం చేయండి

పెద్దవంగర,జనవరి5,ప్రభాతవార్త



ఈ నెల 7న టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో తొర్రూరులో జరిగే విద్యాసదస్సును జయప్రదం చేయాలని సంఘం ఇల్లా ఉపాధ్యక్షులు సోమారపు ఐలయ్య, మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్‌లు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని చిట్యాల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సంఘం టిపిటిఎఫ్ అన్నారు. ఉపాధ్యాయ సమస్యలను తమదైన శైలిలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తుందన్నారు. కస్తూరి సురేష్, చింతల సురేష్, ప్రతాప్‌రెడ్డి, ఆంజనేయులు, అరుణ, కోట మురళి, వెంకటేశ్వర్లు, యుగంధర్, సిఆర్‌పి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రజల బాధ్యత : ట్రాఫిక్ ఎస్సై చంద్రశేఖర్

పాల్వంచ క్రైం, జనవరి 5 - ప్రభాతవార్త:



పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న పాల్వంచ పట్టణంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ట్రాఫిక్ సమస్యలపై చర్యలు తీసుకుంటున్నారు. పట్టణ ప్రధాన కూడల్లలో పోలీస్ కానిస్టేబుళ్ల విధులు నిర్వహిస్తున్నారు. వాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా పోలీస్ వారికి సహకరించాలని మీ కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని బైక్‌లపై వచ్చే వారు హెల్మెట్లు ధరించి కార్లు నడిపే వారు సీటు బెల్టు పెట్టుకోవాలని మోటార్ సైకిల్, కాచర్ల చలానాలు పదో తారీకు లోపల చెల్లించినట్లైతే 80 శాతం సబిసడీ ఉన్నందున ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని ట్రాఫిక్ ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

## హోరాహోరీగా కొనసాగుతున్న గిరిజన క్రీడోత్సవాలు

పాల్వంచ, జనవరి 5 - ప్రభాతవార్త:



ఐటీడీఏ భద్రాచలం పరిధిలో మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసానిలో 4వ రాష్ట్రస్థాయి గిరిజన క్రీడోత్సవాలు గురు, శుక్రవారాలు



హోరాహోరీగా జరిగాయి. కలెక్టర్, ఐటీడీఏ పీవోలు ప్రారంభించిన ఈ పోటీలు రెండవ రోజు మొత్తం 8 అంశాలు ఆర్చరీ, చెస్, క్యారమ్స్, టెన్నికాయిట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీల్లో హోరాహోరీగా క్రీడాకారులు తలపడానడరు. తమ ప్రతిభను చూపించారు.



క్రీడోత్సవాలను ట్రైబల్ వెల్ఫేర్ స్టేట్ స్పోర్ట్స్ ఆఫీసర్ జ్యోతి పర్యవేక్షించారు. డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ క్రీడా పోటీలకు క్రీడాకారులకు సకల ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. ఏటీడీవోలు చంద్రమోహన్, బషీరుద్దీన్, నరసింహారావు, ఏర్పాట్ల పర్యవేక్షణకు తోడ్పడుతున్నారు. ఈ క్రీడా పోటీలను స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, వెంకటనారాయణ, వీర నాయక్, బుగ్గ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన కొత్వాల

పాల్వంచ, జనవరి 5 - ప్రభాతవార్త:

జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలను డీసీఎంఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా అదనపు కలెక్టర్లు రాంబాబు, సహకార శాఖాధికారి వెంకటేశ్వర్లు, డీపీఆర్‌వో శ్రీనివాస్‌లను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, నాయకులు ఉండేటి శాంతివర్ధన్, గందు భరత్, పాత పాల్వంచ చారి పాల్గొన్నారు.



## కురవి జెడ్పిటిసి కాంగ్రెస్‌లో చేరబోతున్నారా..?

కురవి,జనవరి5,ప్రభాతవార్త

కురవి మండల జెడ్పిటిసి బండి వెంకట్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతారనే ప్రచారం ప్రజల్లో విస్తృతంగా ఉంది. ఇటీవల ఒ ఫంక్షన్‌లో ఎమ్మెల్యే రామచంద్రునాయక్‌ను కలసి సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ ప్రధాన అనుచరుల్లో బండి వెంకట్‌రెడ్డి ఒకరు. తనతో పాటే ఉన్న శ్రీరంగారెడ్డి, బండి లక్ష్మారెడ్డి, కొప్పుల వెంకట్‌రెడ్డి, మూల మధుకర్‌లు ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. అయితే ఆ కోవకి చెందిన జెడ్పిటిసి బండి వెంకట్‌రెడ్డి కూడా కాంగ్రెస్ చేరుతాడనే అనుమానాలకు వీరి చేరిక బలం చేకూరుస్తుంది. బలమైన హామితో కాంగ్రెస్‌లో చేరనున్నట్లు మండల ప్రజలు గుసగుసలాడుతున్నారు.

## వింత జబ్బుతో గ్రామాల్లో తిరుగుతున్న శునకాలు

### -భయాందోళనలో గ్రామస్థులు





సీరోలు,జనవరి5,ప్రభాతవార్త

వింత జబ్బుతో శునకాలు గ్రామాల్లో తిరుగడంతో గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు. వింత వ్యాదితో బారిన పడిన శునకాలకు వెంట్రుకలు ఊడడం, నల్లరంగు రావడం, నిరసంగా ఉండడం లాంటి లక్షణాలతో శునకాలు ఇబ్బందులు పడుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా వెటర్నరి వైద్యులు స్పందించి వీది కుక్కలకు వచ్చిన వ్యాదిని నిర్ధారించి దాన్ని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. లేని యెడల అట్టి జబ్బు ఇతర కుక్కలకు వచ్చే అవకాశం ఉందని తద్వార మనషులకు, పశువులకు కూడా వచ్చే ప్రమాధం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీలైనంత త్వరగా చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

## వైద్యాధికారిణికి ఘనంగా వీడ్కోలు



గార్ల, జనవరి5 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తు పదోన్నతిపై వెళ్తున్న డాక్టర్ ఉషారాణికి స్థానిక ఆసుపత్రిలో ఘనంగా వీడ్కోలు నిర్వహించారు. పదోన్నతి బదిలిపై వెళ్తున్న డాక్టర్ ఉషారాణికి సిహెచ్‌సి ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రమేష్, వైద్యాధికారుల ఆద్వర్యంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా వైద్యాధికారులు, సిబ్బంది డాక్టర్ ఉషారాణికి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈసందర్బంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతు స్థానిక సిహెచ్‌సిలో జూనియర్ అసిస్టెంట్‌గా రోగులకు ఎంతో సేవలందించారన్నారు. పదోన్నతి పొంది బయ్యారం ప్రభుత్వ ఆసుపత్రిలో సినియర్ అసిస్టెంట్‌గా విధుల్లో చేరినట్లు తెలిపారు. ఉద్యోగులకు విధినిర్వహణలో బదిలీలు తప్పవని ఎక్కడ విధులు నిర్వర్తించినా అందించిన సేవలు ప్రజల్లో, సమాజంలో నిలిచిపోతాయని, విధులను సమర్ధవంతంగా నిర్వర్తించి ప్రజల హృదయాల్లో గుర్తుండి పోవాలని కోరారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ యాస హనుమంతు, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ శ్రీనివాస్, జ్యోతి, గతంలో పనిచేసి బదిలిపై వెళ్ళిన డాక్టర్ రాణాప్రతాప్, సిబ్బంది జ్యోతి, రమా, తదితరులున్నారు.

## విద్యాసదస్సును విజయవంతం చేయాలి



మహబూబాబాద్ రూరల్,జనవరి5,ప్రభాతవార్త

టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో నెల 7న తొర్రూరులో నిర్వహించనున్న విద్యాసదస్సును విజయవంతం చేయాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం కోరారు. శుక్రవారం సంబందిత కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమకాలిక రాజకీయ, ఆర్ధిక, సామాజిక, విద్యారంగ పరిస్థితులను చర్చించుకొని అవగాహన పెంపొందించుకొనుటకు టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో తొర్రూరు జోన్‌స్థాయిలో సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఈ సదస్సుకు ఆయా సంఘాల ఉపాద్యాయులు, ప్రజాసంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బలాష్టి రమేష్, జిల్లా కార్యదర్శి చీకటి ఉపేందర్, విద్యాసాగర్, నాయకులు గోవర్ధన్, శ్రీనివాస్, జి.శ్రీనివాస్, సిహెచ్ శ్రీనివాస్, మురళి, సుధాకర్, శంకర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత సాధనకు విద్య అనివార్యం



మహబూబాబాద్‌రూరల్,జనవరి5,ప్రభాతవార్త

రాష్ట్రంలో మహిళా సాధికారతకు విద్య అనివార్యమని జెండర్ స్పెషలిస్ట్ కె.అనిత అన్నారు. శుక్రవారం మండలంలోని అమనగల్ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కళ్లెం వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన బేటి బచావో బేటి పడావో కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ బాలికలు వారి ప్రగతి సాధనకు బాగా చదువుకోవాలని చదువుకోవడం ద్వారానే మహిళ సాధికారత సాధ్యమవుతుందన్నారు. సమాజంలో ఉన్న లింగ వివక్షత పోవాలంటే బాలికలు చైతన్యవంతమైన స్థాయికి ఎదగాలని అన్నారు. ఆడ పిల్లల ఆరోగ్యంగా ఉండడానికి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. భారతదేశ ప్రధాని ప్రవేశపెట్టిన బాలికా సంరక్షణ పథకంలో అందరూ సభ్యులుగా చేరి కొంత డబ్బును పొదుపు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు దేశబోయిన వెంకన్న, ఎస్.కవిత, పి.జనార్ధన్, బాలాష్టి రమేష్, భూక్య బాలాజీ, యుగందర్, జ్యోతి, సంధ్యారాణి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేంనురు పాఠశాలను సందర్శించిన కాంప్లెక్స్ హెడ్మాస్టర్



మహబూబాబాదరూరల్,జనవరి6,ప్రభాతవార్త

మహబూబాబాద్ మండలంలోని వేంనూరు ఎంపియూపిఎస్ పాఠశాలను కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పూజారి వీరయ్య శుక్రవారం సందర్శించారు. 5వ తరగతిలో తెలుగు బోదిస్తున్న ఉపాద్యాయుడు స్వామినాధ్ బోధనను పరిశీలించారు. అనంతరం పాఠశాల రికార్డులను తనిఖీ చేశారు. పాఠశాల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసినట్లు పాఠశాల ప్రధానోపాద్యాయుడు చికటి ఉపేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు వాగ్య, ఉపేందర్, శ్రీనివాస్, వీరన్న, మంజుల పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## నూతన కలెక్టర్‌ను కలసిన మున్సిపల్ కమిషనర్



మరిపెడ, జనవరి5,ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అద్వైత్‌కుమార్‌సింగ్‌ను కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం మరిపెడ మున్సిపల్ కమిషనర్ రాజు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు నిబద్ధతతో పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందజేసి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషిచేయాలని తెలిపారు.

## నూతన కలెక్టర్‌ను సన్మానించిన ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు



మహబూబాబాద్,జనవరి5,ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన అద్వైత్‌కుమార్‌సింగ్‌ని జిల్లా ఎల్‌హెచ్‌పిఎస్ అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించి బొకే అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం రాష్ట్రంలో అతిపెద్ద గిరిజన జిల్లా మహబూబాబాద్ అని జిల్లాలో ఉన్న భూ సమస్యలు, వైద్య, ఆరోగ్య, ఎడ్యుకేషన్ సంబందిత సమస్యల గురించి వివరించగా సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తానని హామి ఇచ్చారన్నారు. ఆయన వెంట జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య బాలాజీనాయక్, పట్టణ అధ్యక్షుడు ధరావత్ హాతిరాంనాయక్‌లు ఉన్నారు.

## ఇన్‌టోస్‌లో శ్రీచైతన్య విద్యార్థుల విజయదుందుభి



మహబూబాబాద్‌రూరల్,జనవరి5,ప్రభాతవార్త

మున్సిపాలిటి పరిధిలోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు గత నవంబర్ నెలలో జరిగిన ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ లెవల్-1 పరీక్షలో పాల్గొన్న 251మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాదించి విజయదుందుబి మోగించని స్కూల్ ప్రిన్సిపల్ మధు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇన్‌టోస్ లెవల్-1లో 251మంది ఉత్తీర్ణత సాదించి లెవల్-2 పరీక్ష వ్రాయడానికి సంసిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా వారిని అభినందించారు. పోటీపరీక్ష ఏదైనా విజయం శ్రీచైతన్య విద్యార్ధులదే అని మరోసారి నిరూపించారన్నారు. అనంతరం విద్యార్థులను సర్టిపికేట్‌లతో ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీమల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ విద్య, డిజియం చేతన్, కోఆర్డినేటర్ కృష్ణారావు, డీన్ లక్ష్మినారాయణ, ఉపాద్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

**తొర్రూరు,జనవరి 05,ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు.శనివారం మండలంలోని నాంచారి మడూరు,వెలికట్ట,వెంకటాపురం గ్రామాలలో కొనసాగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని తహసిల్దార్ వినోద్ కుమార్‌తో కలిసి ఎంపీపీ,జెడ్పిటీసీలు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలనలో మహాలక్ష్మి,గృహలక్ష్మి,ఇందిరమ్మ ఇల్లు,రైతు భరోసా,చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.పేదలకు వరం అభయహస్తం పథకాలని,అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందాలన్నారు.ప్రజాపాలన సభల్లో దరఖాస్తు ఇవ్వలేక పోయిన వారు జనవరి 6వ తేదీ



తర్వాత తహసిల్దార్ కార్యాలయాల్లో అందజేసి రశీదులు పొందాలన్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి నెలా మహిళలకు రూ.2500, అందజేయనున్నట్లు స్పష్టం చేశారు.రైతు భరోసా పథకం ద్వారా రైతులు,కౌలు రైతులకు ఏడాదికి ఎకరానికి రూ.15 వేలు అందించనున్నట్లు వివరించారు. గృహజ్యోతి పథకం ద్దారా ప్రతి నెలా కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత,చేయూత పథకం ద్వారా వీద్ధులకు నెలకు రూ.4 వేల పింఛన,దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్ ప్రభుత్వం అందిసు ్తందని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సింగారపు కుమార్,ఎస్సై జగదీష్,ప్రత్యేక అధికారి శోభన్ బాబు,ఎంపీవో గౌస్,సర్పంచులు గుంటుకు యాదలక్ష్మి,పోసాని పుష్పలీల,శీలం లింగన్న గౌడ్,ఎంపీటీసీ కుంభం సుకన్య రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,కాంగ్రెస్ కిసాన్ సేల్ ఉపాధ్యక్షుడు కాందాడి అశోక్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు పింగిలి ఉష,ఆర్ఐ రాహుల్ ఉప సర్పంచులు వెంకటేశ్వర్లు,దీకొండ యాకన్న గౌడ్,రవి నాయక్,పంచాయతీ కార్యదర్శులు ఉషారాణి,వార్డు సభ్యులు దేవేందర్ రాజు,నాయకులు దీకొండ శ్రీనివాస్,ఇమ్మడి శ్రీనివాస్,ఎద్దు మహేష్,మొగుళ్ళ లింగన్న గౌడ్,కోల ప్రభు,వివిధ శాఖల సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు.

## 100రోజుల్లో 6గ్యారెంటీలను అమలు చేస్తుంది : ఎమ్మెల్యే మురళినాయక్

**నెల్లికుదురు, జనవరి 5, ప్రభాతవార్త**



కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజాప్రభుత్వమని,అధికారంలోకి వచ్చిన 100రోజుల్లో 6గ్యారెంటీలను అమలు చేస్తుందని స్ధానిక ఎమ్మెల్యే మురళినాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని మేచరాజుపెల్లి,కాచికల్,శ్రీరామగిరి గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ....కాంగ్రేస్ ప్రభుత్వం ఏర్పడిన 48గంటల్లోనే 2గ్యారెంటీలను అమలు చేసిందని,మిగితా 4గ్యారెంటీలను 100రోజుల్లోనే పూర్తి చేయడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు.తాము ఎల్లవేళల ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.మీ సమస్యలను నా దృష్టికి తీసుకరండి పరిష్కారానికి కృషిచేస్తామన్నారు.అంతకు ముందు ముఖ్యమంత్రి సందేశాన్ని సభవేధిక ద్వార చదువుతూ ప్రజలకు వినిపించారు.అనంతరం ప్రజా పాలన కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలనుండి వచ్చిన ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని వేధికపై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు,వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్,ఎంపిడిఓ శేషాద్రీ,ఏఓ నెలకూర్తి రవీందర్‌రెడ్డి,ఎర్రబెల్లిగూడెం పిఏసిఎస్ ఛైర్మెన్ దేవేందర్‌రావు,అయా గ్రామాల సర్పంచ్‌లు ఎలిశాల లక్ష్మిదేవేందర్‌రావు,శ్రీనివాస్,డొనికెన జ్యోతిశ్రీనివాస్,జిల్లా కాంగ్రేస్ నాయకులు సత్యపాల్‌రెడ్డి,లక్ష్మారెడ్డి,బాలాజీ నాయక్,పెరుమాండ్ల గుట్టయ్య,జంగ వంశీ,బలరాం వివిద గ్రామాల కాంగ్రేస్ పార్టీ నాయకులు,వివిద శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందుతాగి యువకుడు మృతి

**నర్సింహులపేట,జనవరి 5, ప్రభాతవార్త**



మండలం లోని కౌంసల్య దేవిపల్లి రూప్లాతండాకు చోందిన తేజావత్ నరేష్ (22) గురువారం రాత్రి పురుగుల మందుతాగి మృతి చెందిన సంఘటన శుక్రవా రం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన కథనం ప్రకారం...బార్యభర్తల మద్య ఉన్న చిన్న వివాదంతో మనస్దాపానికి గురై జీవితం మీద విరక్తి చెంది క్షణికావేశంతో గుర్తు తెలియని పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డట్లు తండ్రి మాన్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

## వరంగల్ పార్లమెంట్ టికెట్‌కై అధిష్టానాన్ని అభ్యర్దిస్తా

**నెల్లికుదురు, జనవరి 5, ప్రభాతవార్త**



వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి పార్లమెంట్ అభ్యర్దిగా పోటీ చేయడానికి తనకు అవకాశం కల్పించాలని కోరుతూ కాంగ్రేస్ పార్టీ అధిష్టానాన్ని అభ్యర్దించనున్నట్లు మండలంలోని రావిరాల గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు,తొర్రూరు ఏఎంసీ మాజీ వైస్ ఛైర్మెన్ జిలుకర యాలాద్రీ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రేస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమంలో సేవలందించిన వారిని గుర్తించి ప్రత్యేకతను కనపరుస్తున్న క్రమంలో తాము తెలంగాణ మలిదశ ఉద్యమంలో క్రియాశీలంగా పాల్గొన్నామన్నారు.తాను దళిత ఉపకులం ఐనటువంటి బైండ్ల సామాజిక వర్గానికి చెందిన అభ్యర్దిగా తనకు అవకాశం పార్లమెంట్ స్దానానికి పోటీచేయడానికి అధిష్టానాన్ని అభ్యర్దంచడంలో మంచిదని భావించమన్నారు.అడగని అమ్మ ఐన అన్నంపెట్టదనే సామేత వినేం ఉంటాం.ఈ క్రమంలో స్ధానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్ సహాకారంతో రాష్ట్ర అధిష్టానం,తెలంగాణ ప్రజల మనోభావాల్ని గౌరవించి ప్రత్యేక తెలంగాణను ఇచ్చిన అమ్మసోనియమ్మ తల్లి చల్లని చూపుతో తనను గుర్తింపు వస్తుందని భావిస్తున్నామని తన మనుస్సులోని మాటను వెల్లడించారు.

## బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకుల పరామర్శా

**పెద్దవంగర,జనవరి 5,ప్రభాతవార్త**

మండలంలోని చిట్యాల గ్రామంలో ఈదురు యాకయ్య తండ్రి రామచంద్రు(60) అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని, నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండలపార్టీ యూత్ అధ్యక్షుడు బీసు హరికృష్ణగౌడ్, బిసిసెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్‌లు బౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు పాక శ్రీనివాస్, సోమల్లు, రజనికాంత్, వల్లపు మహేష్, రామ్‌చరణ్, రమేష్, శ్రీను, వెంకన్న, ఆకుతోట వెంకన్న, కుమార్, హరీష్, బాలకృష్ణ, సోమన్న, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## 10 కి 10 జిపిఏ సాధన లక్ష్యంగా సిద్ధం కావాలి : డిఈఓ

**నెల్లికుదురు, జనవరి 5, ప్రభాతవార్త**



రాబోవు 10వ తరగతి పరీక్ష రాయబోతున్న విద్యార్ధుల లక్ష్యంతో చదివి 10/10 జిపిఏ సాధన లక్ష్యంగా సిద్దం కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు.శుక్రవారం మండలంలోని చిన్నముప్పారం జడ్పిఎచ్ఎస్ పాఠశాలను ఆకస్మీకంగా తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్ధుల సామార్ద్యాలను పరిశీలించారు. మెరుగైన ఫలితాల కోసం విద్యార్ధులకు కాంప్లెక్సు ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకునేందుగాను పాఠశాల ఎచ్ఎంలు చొరువచూపి విద్యార్ధులను 10/10 జిపిఏ సాధన లక్ష్యంగా చదివించాలని సూచించారు.గత సంవత్సరంలో మాదిరిగానే ఈ సంవత్సరం కూడ 100% ఉత్తీర్ణతకై ఉపాధ్యాయులు ప్రణాళికలు రూపొందించుకుని ఉత్తమ ఫలితాలకై కృషిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్సు ఎచ్ఎం రామదాసు,ఏసిజిఈ మందుల శ్రీరాములు,ఇంచార్జ్ ఎచ్ఎం రమేష్,ఉపాద్యాయులు స్వామి,సత్యనారాయణ,సోమయ్య,విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు మండల,పట్టణ కమిటీల ఎన్నిక

**తొర్రూరు,జనవరి 05,ప్రభాతవార్త**



తొర్రూరు మండలం, పట్టణానికి సంబంధించిన మాల మహానాడు కమిటీలను డివిజన్ కేంద్రంలో శుక్రవారం గొడిశాల నవీన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి చిట్టిమల్ల మహేష్ కమిటీలను ఎన్నుకున్నట్లు తెలిపారు.తొర్రూరు మండల అధ్యక్షునిగా అనపర్తి నాగేష్‌ను తొర్రూరు పట్టణ అధ్యక్షునిగా గార అనిల్



లను నియమించడం జరిగిందని తెలిపారు.విరు గతంలో సంఘం కోసం వివిధ కార్యక్రమాలు చేసి సంఘ బలోపేతానికి కృషి చేవారని భవిష్యత్తులో సంఘాన్ని మరింత ముందుకు తీసుకుపోవాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ మా నియమకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పోలిట్ బ్యూరో చైర్మన్ అశోద భాస్కర్ డివిజన్ అధ్యక్షులు నవీన్‌కి జిల్లా,మండల,నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ప్రచార కార్యదర్శి చదల యాకాంతం ,డివిజన్ నాయకులు ఎనమాల రాకేష్,వెంకన్న,ధర్మయ్య,గోపి,రాజు పాల్గొన్నారు.

## వృద్దులు,అనాధలకు భోజనం పంపిణీ

**ఇనుగుర్తి,జనవరి 5, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో శుక్రవారం అక్షయపాత్ర పేరుతో కొంతమంది యువకులు స్వచ్ఛంధంగా వృద్దులు,అనాధలకు 30మందికి ఇంటింటి తిరుగుతూ భోజనం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రశాంత్, షాబుద్దీన్, కట్టయ్య, వీరేందర్, లక్ష్మయ్య,కవిత,మురళి,ప్రశాంత్,సునీల్,చంద్రకుమార్,రాజేందర్,అనీల్,ప్ర వశాంత్,వెంకయ్య,వెంకటేశ్వర్లు,మహేందర్,అనీల్,రహీం పాష,ప్రవీణ్,మహేష్,రమేష్,రాజు,రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో 23వేల ధరఖాస్తులు

### మండలంలో ముగిసిన గ్రామసభలు
### ధరఖాస్తులకు నేటితో ముగింపు

**గూడూరు, జనవరి 5, ప్రభాతవార్త**

ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మండలంలో వారం రోజుల పాటు నిర్వహించిన గ్రామసభల ద్వారా సంక్షేమ పథకాల కొరకు, ఇతర సమస్యల పరిష్కారం కొరకు భారీ సంఖ్యలో ధరఖాస్తులందాయి. ప్రభుత్వ మార్గ దర్శకాల మేరకు గత నెల 28 నుండి శుక్రవారం వరకు మండలంలోని 39 గ్రామపంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించిన అధికారులు ప్రజల నుండి ధరఖాస్తులు స్వీకరించారు. గ్రామ సభల ద్వారా మొత్తం 22909 ధరఖాస్తులు ప్రజల నుండి అందాయని ఇందులో 5571 ధరఖాస్తులు తెల్ల రేషన్ కార్డుల జారీ, ఇతర సమస్యల పరిష్కారం కొరకు అందజేసారని ఎంపిడిఓ రోజారాణి తెలిపారు. వాస్తవానికి ఈనెల 6 వరకు ప్రజాపాలన కార్యక్రమం ఉండగా మండలంలో శుక్రవారం నాటికే గ్రామసభలు ముగిసాయి. చివరగా శుక్రవారం మండలంలోని కొల్లాపురం, తీగలవేణి, బొల్లెపల్లి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించగా మానుకోట ఎమ్మెల్యే ఈ మూడు గ్రామ సభలకు హాజరయ్యారు. ఈ మూడు గ్రామాల నుండి శుక్రవారం రోజు 1789 ధరఖాస్తులు అందినట్లు ఎంపిడిఓ తెలిపారు. అయితే ప్రజాపాలన చివరి రోజైన శనివారం కూడా ప్రజలు అభయహస్తం ధరఖాస్తులు అందజేయవచ్చని, వారి వారి గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాలకు వెళ్లి పంచాయతీ కార్యదర్శులకు తమ ధరఖాస్తులు అందజేయాలని ఎంపిడిఓ కోరారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మండలంలో గ్రామ సభల నిర్వహణ ప్రశాంతంగా కొనసాగింది. ధరఖాస్తులను అందజేసేందుకు ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడంలో అధికార యంత్రాంగం సఫలీకృతమైంది.

**గ్రామసభలకు దూరంగా ఎంపిపి, జెడ్పీటీసి**



ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మండలంలో వారం రోజల పాటు నిర్వహించిన గ్రామ సభలకు ఎంపిపి సుజాత, జెడ్పీటీసి సభ్యురాలు సుచిత్రలు దూరంగా ఉన్నారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు మాత్రం గ్రామసభల్లో పాల్గొన్నారు. ఎంపిపి స్వగ్రామమైన బొల్లెపెల్లిలో కూడా శుక్రవారం జరిగిన గ్రామ సభలో ఎంపిపితో పాటు అదే గ్రామానికి చెందిన పిఏసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి కూడా హాజరు కాకపోవడం గమనార్హం.

# మాట తప్పని మడమ తిప్పని కాంగ్రెస్ ప్రభుత్వం

**గూడూరు, జనవరి 5, ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పని మడమ తిప్పని ప్రభుత్వమని, ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన అన్ని హామీలను నెరవేర్చి తీరుతుందని, ఈ విషయంలో ప్రజలకు ఎలాంటి అపోహలు అవసరం లేదని మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొల్లాపురం, తీగలవేణి, బొల్లెపెల్లి గ్రామాల్లో శుక్రవారం జరిగిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసే దిశగా తమ ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందన్నారు. గత బిఆర్ఎస్ రాక్షస పాలన నుండి విముక్తి పొందిన తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా అభివృద్ది ఫలాలను అందిస్తుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. రైతులకు రుణమాఫీని సక్రమంగా అమలు చేయని ప్రభుత్వం పోడు భూముల విషయంలో లేని సమస్యలు సృష్టించిందన్నారు. ఉమ్మడి ఎపిలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న రోజుల్లో ఏనాడు అటవీ అధికారులు పోడు రైతుల జోలికి వెళ్లలేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అటవీ హక్కుల చట్టాన్ని నీరుగార్చిందన్నారు. నిజమైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందలేదని, బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారికే పెద్ద పీట వేసారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అలాంటి చర్యలకు పాల్పడబోదని, పార్టీలకు అతీతంగా అర్హుడైన ప్రతి లబ్దిదారుడికి పథకాలు అమలవుతాయన్నారు. వచ్చే ఆరు మాసాల్లో అభయహస్తం కింద ఆరు గ్యారంటీ పథకాలు పూర్తి స్థాయిలో అమలవుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామ సభల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు సుధాకర్‌రావు, శైలజ, సునిత, ఎంపిటిసి సభ్యులు కవిత, వాసుదేవరెడ్డి, తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎంపిడిఓ రోజారాణి, ఎటిడిఓ సత్యవతి పాల్గొన్నారు.



## నాయకపల్లికి ఎస్ఆర్ఎస్పి నీరందించాలి



**గూడూరు, జనవరి 5, ప్రభాతవార్త**

మండలంలోని నాయకపల్లి ప్రాంత రైతుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని ఎస్ఆర్ఎస్పి నీరు ఈ ప్రాంతానికి తరలించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆ గ్రామ ప్రజలు పలువురు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు శుక్రవారం గూడూరు మండలంలో పర్యటించిన మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్‌కు వినతిపత్రం అందజేసారు. ఇంతకాలంగా తమ గ్రామ సమస్యల గురించి ఎవరు కూడా పట్టించుకోలేదని, ఇప్పటికైనా ఎమ్మెల్యే తమ గ్రామంపై దృష్టి సారించాలని కోరారు. గ్రామంలో అంగన్వాడీ కేంద్రానికి భవన నిర్మాణం, ప్రాథమికోన్నత పాఠశాల చుట్టు ప్రహరీగోడ నిర్మాణం, ఆరోగ్య ఉపకేంద్ర భవన నిర్మాణం మంజూరు చేయాలని, పాకాల వాగుపై లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేసి గ్రామ శివారులో నెలకొని ఉన్న పోడు భూముల సమస్యను పరిష్కరించాలని, మానుకోట నుండి గూడూరు వరకు లక్ష్మీపురం మీదుగా ఆర్టీసి బస్సు సేవలను పునరుద్దరించాలని తమ వినతిపత్రంలో వారు ఎమ్మెల్యేను కోరారు. తీగలవేణి గ్రామంలో శుక్రవారం జరిగిన ప్రజాపాలన గ్రామసభలో వీరు ఎమ్మెల్యేను కలిసారు. వినతిపత్రం అందజేసిన వారిలో చాపల సందీప్, చాపల వెంకటేశ్వర్లు, ఎం వెంకట్రామనర్సయ్య, ఎం ఉప్పలయ్య, జి సంపత్‌తో పాటు పలువురు నాయపల్లి వాసులు ఉన్నారు.

## ఏజెన్సీ గ్రామాల్లో దుప్పట్ల పంపిణి



**గూడూరు, జనవరి 5, ప్రభాతవార్త**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మానుకోట శాఖ ఆధ్వర్యంలో మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న దొరవారితిమ్మాపురం, ఊట్ల, కొంగరగిద్ద గ్రామాలతో పాటు మచ్చర్ల గ్రామంలో శుక్రవారం గిరిజన కుటుంబాలకు దుప్పట్లు పంపిణి చేసారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ చలి తీవ్రత ఎక్కువగా ఉన్న ఆదివాసీ ప్రాంతాల్లో ఊలు దుప్పట్లు, దోమ తెరలు పంపిణి చేయాలని తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ నిర్ణయించిన క్రమంలో మానుకోట జిల్లాలోని ఆదివాసీ గ్రామాల్లో కూడా వీటి పంపిణి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. మండలంలోని నాలుగు గ్రామాల్లో శుక్రవారం 40 దుప్పట్లు, 75 దోమ తెరలు పంపిణి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ బి నెహ్రూ, గొర్రె వెంకన్న, గూడూరు సిహెచ్‌సి సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న, తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎంపిడిఓ రోజారాణి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

గూడూరు వార్త
గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించిన కలెక్టర్



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

హనుమకొండ జిల్లాలోని పలు గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శుక్రవారం పరిశీలించారు. జిల్లాలోని ఐనవోలు మండలంలో నర్సి హులగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీ లించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించేందుకు ఎన్ని కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి అనే వివరాలను కలెక్టర్ స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. గడువులోగా ప్రజలు దరఖాస్తు చేసుకునే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి, డీసీవో జి.నాగేశ్వరరావు, ఎంపిడివో వెంకటరమణ, స్థానిక సర్పంచ్ కట్కూరి సునీత, ఎంపిటిసి సరితశంకర్‌రెడ్డి, ఇతర అధికారులు, స్థానిక పాల్గొన్నారు.

## రాందేని ధనలక్ష్మికి సావిత్రిబాయిపూలే అవార్డు



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

సామాజిక సేవలో రానిస్తున్న వరంగల్ నగరానికి చెందిన రాందేని ధనలక్ష్మిని సావిత్రిబాయిపూలే అవార్డుతో సత్కరించారు. బెస్ట్ మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ ప్రతిభలక్ష్మి ఈ అవార్డు అందించి సత్కరించారు. సావిత్రిబాయిపూలే 193వ జయంతి సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో అక్షరధ దివిటి దినపత్రిక 2వ వార్షికోత్సవం పురస్కరించుకొని సావిత్రిబాయిపూలే అక్షర పురస్కార్ 2024 అవార్డుతో ధనలక్ష్మిని ఘనంగా సన్మానించారు. ఈ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి డాక్టర్ ప్రతిభ లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై అవార్డులు అందించారు. సామాజిక సేవలో భాగంగా గురు దక్షిణ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా గత ఐదు సంవత్సరాలుగా నివాసం లేక రోడ్లపై, ఫుట్‌పాత్‌లపై బస్టాండ్ రైల్వే స్టేషన్లో జీవించే నిస్సహాయకులకు నిత్య అన్నదానంతో పాటు పలు సేవా కార్యక్రమాలు చేసిన తన సేవలను గుర్తించి అవార్డుతో సత్కరించిన అక్షర దివిటి దినపత్రిక చైర్మన్ జన్ను రాజుకు రాందేని ధనలక్ష్మి ధన్యవాదాలు తెలిపారు. తనకు సావిత్రిబాయిపూలే అవార్డు దక్కడంతో సమాజ సేవలో మరింత ముందుకు సాగుతానని ధనలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఖాసీం, డాక్టర్ కీర్తి సతీష్, చార్టెడ్ అకౌంటెంట్ సుజాత, సహజ రత్న, కొత్త శ్రీనివాస్, తదితర ప్రముఖులు పాల్గొనగా బీసీ స్టడీ ఫోరం వ్యవస్థాపక చైర్మన్ నాయిని నరేందర్, నాయకులు పటేల్ వనజక్క, సద్గుణ చాగంటి మంజుల, పద్మజ చాపర్తి, కుమార్‌గార్డె, వరంగల్ జిల్లా పెరిక సంఘం అధ్యక్షులు డాక్టర్ చింతం ప్రవీణ్‌కుమార్, న్యాయవాదులు రాచకొండ ప్రవీణ్‌కుమార్, కూనూరు రంజిత్‌కుమార్, జన్ను పద్మ, వివిధ సంఘాల నాయకులు, కేతర్ కృష్ణమూర్తి, సింగారపు అరుణ, వెలుగు వనిత, సోమ రామ్మూర్తి, దిడ్డి విష్ణుమూర్తి తదితరులు అవార్డు పొందిన ధనలక్ష్మికి అభినందనలు తెలిపారు.

# దరఖాస్తు చేసుకున్న ప్రతి వ్యక్తి రసీదు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

*నల్లబెల్లి, జనవరి 5, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన అభయహస్తం కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి వ్యక్తి తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పేర్కొన్నారు. మండలంలోని నందిగామ గ్రామంలో స్థానిక సర్పంచ్ నాగులగాని సలేంద్ర నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ప్రజాపాలన గ్రామ సభలో జిల్లా కలెక్టర్ ప్రవీణ్య పేర్కొన్నారు. ముందుగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించడంతో పాటు వివిధ శాఖల అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామస్తుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభయహస్తం ఆరు గ్యారంటీ పథకాలకు సంబంధించిన దరఖాస్తు ఫారంలో అన్ని క్లుప్తంగా ఉన్నాయని వీటిని అర్హత కలిగిన ప్రతి వ్యక్తి టిక్ చేస్తే చాలని సూచించారు. కొంత మంది దరఖాస్తు ఫారాన్ని నింపడం ఇబ్బందికరంగా ఉన్నట్లయితే పక్కనే అంగన్వాడీ టీచర్ల ద్వారా దరఖాస్తు ఫారాలను నిపించు కోవాలని ఆమె సూచించారు. ప్రతి కుటుంబా నికి కుటుంబ పెద్ద



ద్వారా దరఖాస్తు చేస్తే సరిపోతుందని ఇందులో సైతం ఎలాంటి తప్పులు లేకుండా ఆధార్‌తో పాటు రేషన్ కార్డు నెంబర్‌ను క్లుస్తంగా రాయాలని ఆమె సూచించారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తెల్ల కాగితంపై రాసి సంబంధిత అధికారులను ఇస్తే సరిపోతుందని కలెక్టర్ గ్రామ స్తులకు సూచించారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తెల్లకాగితంపై రాసి సంబంధిత అధికారులకు ఇస్తే సరిపోతుందని, కలెక్టర్ గ్రామస్తులకు సూచించారు. ఈ దరఖాస్తులు త్వరలో ఆన్లైన్లో ప్రభుత్వానికి పంచించి అర్హులు, అనర్హులను గుర్తించడం జరుగుతుందని అన్నారు. ఒకవేళ ఆధార్. రేషన్ కార్డు నెంబరు తప్పుగా రాస్తే మీరు తీసుకెళ్లే రసీదును మళ్లీ అధికారులకు చూపిస్తే సరిచేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆమె కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా ప్రజలు సహకరించాలన్నారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి, తహసీల్దార్ రాజేష్, ఎంపిడివో విజయ్‌కుమార్, పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు. ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తా

### మొదటి పేజి తరువాయి

దేశాయిపేట,కాశిబుగ్గ, చింతల్, శివనగర్, ఉర్సు కరీమబాద్ డివిజన్లలో గురు వారం నిర్వహించిన ప్రజాపాలన కార్య క్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజక వర్గాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల హామీలో భాగంగా ఆరు గ్యారం టీల పథకంలో ఇప్పటికే రెండు పథకాలను అమలు చేశామని, మిగతా పథకాలను అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వ హిస్తుందని తెలిపారు. ఈ పథకాలతో పేదలందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ముని సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, స్థానిక నాయకులు




పాల్గొన్నారు

# లక్ష్య సాధనకు సమిష్టిగా ముందుకెళ్దాం

### మొదటి పేజి తరువాయి

ఇతర విభాగాలకు చెందిన అధికారులతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా ఉత్పత్తి, అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టు సహా కంటి న్యూయస్ మైనర్లు, సీహెచ్‌సీలపై సమీక్ష చేయటంతో పాటు సంస్థ పురోగభివృద్ధిపై దిశా నిర్ధేశం చేశారు. దేశ ఇందన అవసరాలు, రానున్న వేసవి కాలలో ధర్మల్ విద్యుత్ కేంద్రాల వద్ద 21 రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు ఉండేందుకు వీలుగా రోజుకు 2.24 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని, రోజుకు 15 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్‌ను తొలగించాలని



ఆదేశించారు. ఈ ఏడాది మొదటి 9 నెలల కాలంలో బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓవర్ బర్డెన్ తొలగింపు ఆశాజనకంగా ఉన్నాయని పేర్కొన్నారు. గత ఏడాదితో పోల్చితే బొగ్గు ఉత్పత్తిలో 5.15 శాతం వృద్ధితో 49.66 మిలియన్ టన్నులు, రవాణాలో 8శాతం వృద్ధితో 51 మిలియన్ క్యూబిక్ మీటర్ల మేరకు లక్ష్యాలను సాధించి నట్లు తెలిపారు. ఇదే స్పూర్తితో రాన్ను



మూడు నెలల్లో సమిష్టిగా లక్ష్య సాధనకు కృషి చేయా లన్నారు. ఇక జట్టుగా ముందుకు సాగాలని, ప్రతి ఒక్కరి పని తీరును పరి శీలిస్తామని అన్నారు. అలాగే నూతన ప్రాజెక్టులను ప్రారంబి ంచటంలో ఎదుర వుతున్న అవాం తరాలను అడిగి తెలుసు కున్నారు. రాష్ట్ర ప్రభు త్వంతో మాట్లాడి భూసే కరణ, ఇతర అను మతులపై ప్రత్యేక చొరవ తీసుకుంటా మన్నారు. సింగరేణి సంస్థ ఒడిశాలోని నైనీలో చేపట్టిన బొగ్గు బ్లాక్ నుంచి ఉత్పత్తిని సాధ్యమైనంత త్వరగా ప్రారంభించేందుకు ఆ రాష్ట్ర ఉన్నతాధికారులతో మాట్లాడతామని అన్నారు. ఈ ప్రాజెక్టు విషయంలో ఒడిశా రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇందన శాఖమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారని, త్వరలో ఆయన నేతృత్వంలో సింగరేణి ఉన్నతా దికారుల బృందం ఆ రాష్ట్రంలో పర్యట ిస్తుందని వెల్లడించారు. సింగరేణిని దేశంలోనే అగ్రస్థాయి కంపనీగా నిలపటం కోసం ప్రతి ఒక్క ఉద్యోగి అధికారి తమ వంతు భాధ్యతగా పనిచేయాలని కోరారు. సింగరేణి పని సంస్కృతిని మరింత పెంచేందుకు అందరూ కృషి చేయాలని, సృజనాత్మకంగా పనిచేసే ప్రతి ఒక్కరు ప్రతిభను గుర్తిసామని పేర్కొన్నారు. నూతన సాంకేతికతను ఎప్పటి కప్పుడు అందిపుచ్చుకుంటూ ఉత్పత్తి, ఉత్పాత దకతను పెంచాలన్నారు. సింగరణిలో అను భవజ్ఞులైన జీఎంలు ఒకేసారి రిటైర్ అవు తున్నారని ఈ నేపద్యంలో యువ అధికారలును ప్రోత్స హించి సంస్థ భవిష్యత్‌కు బలమైన పునాదులు వేయాలన్నారు. ఈసమీక్షలో సంస్థ డైరెక్టర్‌లు డి సత్యనారాయణరావు (ఈ అండ్ ఎం), ఎన్‌వికే శ్రీనివాస్ (ఆపరేషన్స్), జి వెంక టేశ్వర్‌రెడ్డి ( ప్రాజెక్టు అండ్ ప్లానింగ్), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ జే ఆల్విన్, జీఎం కో ఆర్డినేషన్ ఎం సురేష్, జీఎం సీపీపీ జక్కం రమేష్, జీఎం మార్కెటింగ్ మల్లేల సుబ్బారావు, జీఎం సివిల్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో రక్తహీనత
# పిల్లలను గుర్తించాలి

*మహబూబాబాద్,జనవరి5,ప్రభాతవార్త*



జిల్లాలో రక్తహీనత ఉన్న పిల్లలను గుర్తించాలని మహబూబాబాద్ జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి అంబరీష అన్నారు. శుక్రవారం ఐడిఓసి బిల్డింగులో ఆర్‌బిఎస్‌కే వైద్యులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పాఠశాలలన్నింటిలో 8నుండి 12సంవత్సరాల పిల్లలందరిలో రక్తహీనత ఉన్న పిల్లలను గుర్తించి జిల్లాలో ఉన్న డిస్ట్రిక్ట్ ఎర్లి ఇంటర్వెన్షన్ సెంటర్‌కి పంపించాలన్నారు. ముఖ్యంగా పుట్టుకతో ఉన్న రుగ్మతలను, ఇతర ఏ జబ్బులున్నా త్వరగా గుర్తించి మందులు అందించాలని వైద్యులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి డాక్టర్ విజయ్‌కుమార్, డిప్యూటి డియంహెచ్‌వో మురళీధర్, ప్రోగ్రాం ఆఫీసర్‌లు డాక్టర్ నాగేశ్వర్‌రావు, సుధీర్‌రెడ్డి, సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, కెవి రాజు, డిపిఓ రుక్మొద్దిన్, జిల్లా వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు

### ప్రభుత్వ కార్యాలయాలను
# సందర్శించిన కలెక్టర్

*మహబూబాబాద్, ప్రభాతవార్త*



మహబూబాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన అద్వైత్ కుమార్ సింగ్ శుక్రవారం సాయంత్రం ఐడిఓసిలోని వివిధ ప్రభుత్వ కార్యా లయాలను అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలసి పరిశీ లించారు. వివిధ శాఖల విభాగాలతో పాటు స్టేట్ చాంబర్, వీడియో కాన్ఫరెన్స్ హాలును కూడా పరి శీలించారు. ఆయన వెంట డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, కలెక్టరేట్ ఎవో వెంకటరమణ, సిబ్బంది ఉన్నారు.

## ఏసీబీ వలలో కేయూ అసిస్టెంట్ రిజిస్ట్రార్

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

ఏసీబీ వలలో కేయూ అసిస్టెంట్ రిజిస్ట్రార్ కిష్టయ్య పట్టుబడ్డారు. యూనివర్సిటీలో కీలక బాధ్యులు నిర్వహిస్తున్న కిష్టయ్య 50వేల లంచం తీసుకుంటు పట్టుబడినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. అతని వెనుక ఉన్న తిమింగలం ఎవరు అప విచారణ చేపట్టినట్లు ఏసిబి అధికారులు తెలిపారు.

## ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

పట్టణ పరిధిలోని దేశా యిపేట, కాశిబుగ్గ డివిజన్లలో ప్రజాపాలన కార్య క్రమంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవా దాయ, శాఖమాత్యులు కొండా సురేఖ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ తమ వివరాలను



నమోదు చేసి ప్రజాపాలన కార్య క్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని ఆమె తెలిపారు.

### గడపగడపకు చేరిన
# అయోధ్య పూజిత అక్షింతలు

*భీమదేవరపల్లి, ప్రభాతవార్త :*

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూరులో అయోధ్య శ్రీరాము పూజిత అక్షింతలు గడపగడపకు పంపిణీ జరిగింది. శుక్రవారం అయోధ్య శ్రీరామ జన్మభూమి ట్రస్ట్ సభ్యులు మండలంలోని ప్రతి గ్రామంలోని గడపగడపకు పూజిత అక్షింతలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దొంగల రాణా ప్రతాప్, దొంగల కొమురయ్య, అంచూరి వెంకటరాజం, బైరి సదానందం, గుండేటి శ్రీధర్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.